రిపోర్టర్లు కావలెను
అధునాతన సాంకేతికతతో..
ఎప్పటి వార్తలు అప్పుడు అందించేందేందుకు
మీ ముందుకు వచ్చిన
ప్రజా టెలివిజన్
యూట్యూబ్ చానల్‌లో పని చేయుటకు
రిపోర్టర్లు కావలెను. ఎలాంటి టార్గెట్లు ఉండవు.
నిత్యనూతనంగా వార్తలు, లైవ్‌లు అందించడమే మీ పని..
సంప్రదించండి: 8309979541, 9494659622
ప్రజా TV PRAJA TELEVISION The People's Favour
మా యూట్యూబ్ చానల్‌ను సపోర్ట్ చేయండి 8309979541
ప్రజా టెలివిజన్ తాజా వార్తలు, అప్‌డేట్, లైవ్ ప్రోగ్రామ్‌ల కోసం లైక్, షేర్, సబ్‌స్క్రైబ్



Bhavani Publication Trust https://prajatheerpudaily.com
APTEL/2001/5268

# ప్రజాతీర్పు

The people's Verdict

తెలుగు జాతీయ దినపత్రిక

సంపుటి : 24 | సంచిక : 323 | హైదరాబాద్ | గురువారం 31 అక్టోబర్ 2024 | పేజీలు : 8 | వెల : రూ. 1/-

Cerculated From : KARIMNGAR, HYDERABAD, WARAGAL, RANGAREDDY, MAHABOOBNAGAR, THIRUPATI, GUNTUR, KURNOOL, ANATAPUR, VISAKAPATNAM, CHENNAI, BANGALOOOR




# కులగణన తర్వాతే కేంద్రంపై యుద్ధం

**తెలంగాణ నుంచే మొదలు**

**నవంబర్ 30లోపు పూర్తి**

**ఎక్స్‌రే మాత్రమే కాదు మెగాహెల్త్ చెకప్**

**గాంధీ కుటుంబం మాట అంటే మాటే**

**ఇది నాకు పార్టీ ఇచ్చిన గుర్తింపే**

**పార్టీకి నష్టం చేకూరేలా మాట్లాడితే సహించం**

**ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలి : కులగణన అవగాహన సదస్సులో సీఎం రేవంత్‌రెడ్డి పిలుపు**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
ఆర్థిక అసమానతలు, పేదరిక నిర్మూలనే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టిందని ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి చెప్పారు. నవంబర్ 30లోగా కులగణన పూర్తి చేసి ప్రధాని నరేంద్రమోడీపై భవిష్యత్ యుద్ధానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. అది తెలంగాణ రాష్ట్రం నుంచి మొదలు అవుతుందన్నారు. కులగణన ఎక్స్‌రే మాత్రమే కాదు.. ఇది మెగా హెల్త్ చెకప్ లాంటిదని అభిప్రాయ పడ్డారు. ప్రభుత్వ ఆదాయాన్ని సామాజిక న్యాయం ప్రకారం పంచడమే కాంగ్రెస్ విధానమని స్పష్టం చేశారు. గాంధీ కుటుంబం మాట ఇచ్చిందంటే అది శిలాశాసనమని చెప్పారు. మాట అంటే మాటే అన్నారు. ఆ కుటుంబం ఇచ్చిన మాట ప్రకారం కుల గణనను చేపడుతున్నట్టు తెలిపారు. ఆ చర్చకు తావు ఇచ్చారంటే పార్టీ ద్రోహులేనన్నారు. వ్యక్తిగతంగా తనకు గుర్తింపులేదనీ, కాంగ్రెస్ పార్టీ ద్వారా తనకు ఈ గుర్తింపు వచ్చిందని స్పష్టం చేశారు. పార్టీ నిర్ణయాలు, అమలు విషయంలో చర్చకు తావులేకుండా చూడాలని చెప్పారు. పార్టీకి నష్టం చేకూరేలా మాట్లాడితే సహించబోమని చెప్పారు. అదే సమయంలో ప్రతిపక్షాల కుట్రలను తిప్పికొట్టాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం హైదరాబాద్‌లోని గాంధీభవన్‌లో టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన కులగణనపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, డీసీసీ అధ్యక్షులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ భవిష్యత్తులో కేంద్ర ప్రభుత్వం చేపట్టే జనగణనలో తెలంగాణ మోడల్‌ను పరిగణనలోకి తీసుకునేలా మోడల్ డాక్యుమెంట్‌ను కేంద్రానికి పంపుతామన్నారు.

**పార్టీతోనే తనకు గుర్తింపు**

కాంగ్రెస్ పార్టీనే తనకు గుర్తింపు ఇచ్చిందనీ,

- మిగతా 2వ పేజీలో

# బీసీ రిజర్వేషన్లకు డెడికేటెడ్ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలన్న హైకోర్టు



**రిజర్వేషన్ల స్థిరీకరణ బాధ్యతల నుంచి**

**ప్రస్తుత బీసీ కమిషన్‌ను తప్పించాలి**

**సుప్రీం మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలి**

**రెండు వారాల్లో ప్రక్రియ పూర్తి చేయాలి**

**నివేదికను న్యాయస్థానానికి సమర్పించాలి**

**ప్రభుత్వానికి హైకోర్టు స్పష్టమైన ఆదేశాలు**

**తదుపరి విచారణ నవంబర్ 21కి వాయిదా**

(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
రాష్ట్రంలో త్వరలో నిర్వహించనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల అమలుకు సేకరించే వివరాల కోసం పూర్తిస్థాయి కమిషన్‌ను వెంటనే ఏర్పాటుచేయాలని హైకోర్టు రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టమైన ఆదేశాలు జారీచేసింది. డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు ప్రక్రియను రెండు వారాల్లో పూర్తిచేయాలని నొక్కిచెప్పింది. తదుపరి విచారణను నవంబర్ 21వ తేదీకి వాయిదా వేసింది. ఆ లోగా కౌంటర్ దాఖలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణ కోసం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయకుండా, రాష్ట్ర బీసీ కమిషన్‌కు ప్రభుత్వం అప్పగించిన సంగతి తెలిసిందే. అయితే ప్రభుత్వ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ రాజ్యసభ మాజీ సభ్యుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు ఆర్ కృష్ణయ్య తాజాగా హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై న్యాయమూర్తి జస్టిస్ సూరేపల్లి నందా బుధవారం విచారణ చేపట్టారు. రిజర్వేషన్ల స్థిరీకరణకు సంబంధించిన బాధ్యతలను బీసీ కమిషన్ నుంచి తప్పించాలని, అందుకోసం ప్రత్యేక

- మిగతా 2వ పేజీలో

పాఠకులకు, ప్రకటనకర్తలకు, ఏజెంట్లకు

## దీపాళీ శుభాకాంక్షలు

పండుగ సందర్భంగా నేడు మా కార్యాలయానికి సెలవు.
శుక్రవారం సంచిక వెలువడదు. పునర్దర్శనం శనివారం.
- మేనేజింగ్ డైరెక్టర్

# లడాయి లడఖ్‌లో సాధారణ పరిస్థితులు..



**దీపావళికి స్వీట్లు తినిపించుకున్న చైనా-భారత సైన్యం**

సరిహద్దు వివాదాన్ని శాంతియుతంగా పరిష్కరించుకునే దిశలో భారత్-చైనా ముందడుగు వేశాయి. దగ్గర గస్తీపై ఇరు దేశాల మధ్య ఒప్పందం కుదిరింది. ఈ క్రమంలోనే తూర్పు లడఖ్‌లో ఇప్పుడు బలగాల ఉపసంహరణ ప్రక్రియ పూర్తయింది. దీపావళి సందర్భంగా గురువారం (అక్టోబర్ 30) ఇరు సేనల నుంచి ఒకరికొకరు మిఠాయిలు పంచుకున్నారు. ఆర్మీ నుండి అందిన సమాచారం ప్రకారం, భారత్ - చైనా మధ్య ఒక ముఖ్యమైన ఒప్పందం తర్వాత ఇది ప్రారంభమైంది. తూర్పు లడఖ్‌లోని డెమ్‌చోక్, డెప్సాంగ్ మైదానాలలో చైనా - భారత్ మధ్య రెండు సంఘర్షణ పాయింట్ల వద్ద దళాలను ఉపసంహరించుకునే ప్రక్రియ పూర్తయింది. త్వరలో ఈ పాయింట్ల వద్ద సైన్యం పెట్రోలింగ్ ప్రారంభమవుతుంది. ఈ నేపథ్యంలోనే దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకుని గురువారం ఇరుపక్షాల మధ్య మిఠాయిలు పంచుకోనున్నట్లు సైన్యం విడుదల చేసిన ప్రకటనలో పేర్కొంది. సైన్యం ఉపసంహరణ తర్వాత ఇప్పుడు వెరిఫికేషన్‌కు సంబంధించిన పనులు జరుగుతున్నాయని ఆర్మీ వర్గాలు చెబుతున్నాయి. రెండు సైన్యాల గ్రౌండ్ కమాండర్ల మధ్య పెట్రోలింగ్ విధివిధానాలు ఇంకా నిర్ణయించలేదు. చర్చల ప్రక్రియ పూర్తయిన తర్వాత, స్థానిక కమాండర్ స్థాయిలో చర్చలు ప్రారంభమవుతాయి. ఈ ప్రక్రియ ప్రస్తుతం చివరి దశకు చేరుకుందని ఆర్మీ ఉన్నతాధికారి ఒకరు తెలిపారు. రెండు దేశాల మధ్య ఒప్పందానికి సంబంధించిన రూపురేఖలు సిద్ధమవుతున్నాయి. మొదట దౌత్య స్థాయిలో ఇరుపక్షాలు సంతకం చేశాయి. తరువాత చైనా - భారత్ సైనిక అధికారుల మధ్య సైనిక స్థాయి చర్చలు ప్రారంభమయ్యాయి. గత వారం కార్ప్స్ కమాండర్ స్థాయిలో చర్చలు జరిగాయి. ఈ సందర్భంగా రెండు దేశాల ఒప్పందం ప్రత్యేకతలు ఖరారు చేశారు. ఇరువర్గాల మధ్య ఒప్పందం కుదిరిన తర్వాత ఉపసంహరణ

- మిగతా 2వ పేజీలో

## పండుగలను బీజేపీ రాజకీయం చేస్తోంది.. అయోధ్య దీపోత్సవానికి ఆహ్వానించలేదు: అవధేష్ ప్రసాద్

-3లో



## "ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్" ను నియమించండి

రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన జస్టిస్ ఎస్.నంద
హైకోర్ట్ ఏకసభ్య ధర్మాసనం
జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు
ఆర్.కృష్ణయ్య వేసిన
రిట్ పిటీషన్‌పై హైకోర్ట్ ఆదేశం

2లో

ఇప్పటికప్పుడు ఎన్నికలు వచ్చినా..

# బీఆర్ఎస్‌కు వంద సీట్లు

**మాజీ మంత్రి హరీశ్‌రావు**



(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)
ఇప్పటికప్పుడు రాష్ట్రంలో ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్‌కు వంద సీట్లు వస్తాయని మాజీ మంత్రి, సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావు స్పష్టం చేశారు. తెలంగాణ భవన్‌లో ఆయన బుధవారం మీడియాతో చిట్‌చాట్ నిర్వహించారు. రేవంత్‌రెడ్డికి సీఎం పదవి కేసీఆర్ పెట్టిన భిక్ష అని స్పష్టం చేశారు. కేసీఆర్ లేకుంటే తెలంగాణ వచ్చేది కాదని.. రేవంత్ సీఎం అయ్యేవాడు కాదన్నారు. కేసీఆర్‌కు, రేవంత్‌కు నక్కకు.. నాగలోకానికి ఉన్నంత తేడా ఉందన్నారు. సీనియర్లు తన కుర్చీని గుంజుకోకుండా రేవంత్ చేసుకోవాలని.. తన కుర్చీని ఎప్పుడు గుంజుకుపోతారోనన్న భయంలో రేవంత్ ఉన్నాడన్నారు. ఐదేళ్ల తర్వాత వచ్చేది బీఆర్ఎస్ మాత్రమేనని.. సీఎం అయ్యేది కేసీఆర్ అని స్పష్టం చేశారు. దేశంలో కాంగ్రెస్ మూడుసార్లు ఓడిందని.. మరి కాంగ్రెస్ ఖతం అయిపోయిందా? అంటూ ప్రశ్నించారు. 31 సాకులు చూపుతూ రుణమాఫీ చేయకుండా రేవంత్ రైతులను మోసం చేశారని విమర్శించారు. ఆరు మంత్రి పదవులు నింపేందుకే రేవంత్‌కు హైకమాండ్ అనుమతి ఇవ్వట్లేదని.. విద్య, మైనారిటీ, పోలీసుశాఖలకు మంత్రులు, డిప్యూటీ స్పీకర్, చీఫ్‌విప్ లేరన్నారు. కేసీఆర్ పవర్‌ఫుల్ ఫైటర్, లీడర్ అని చెప్పారు. రేవంత్‌రెడ్డి చిల్లరమాటలు ఆపితే మంచిదని సూచించారు. ఓ మంత్రి గవర్నర్‌ని కలిశారని.. ఇంకో మంత్రి కాబోయే సీఎంనని సోషల్ మీడియాలో పెట్టుకుంటున్నారన్నారు. సీఎం చిట్‌చాట్‌లో మాట్లాడి కుర్చీకి ఉన్న గౌరవం తగ్గించారని మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి అబద్దాలు చూసి గోబెల్స్ కూడా సిగ్గుపడుతారన్నారు. రేవంత్ మాట్లాడితే ఎక్కడ ఆ దుర్భాష విని పిల్లలు చెడిపోతారోనని.. ఇండ్లల్లో తల్లిదండ్రులు టీవీలను బంద్ చేస్తున్నారని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు మూడువైపులా సముద్రం ఉందంటారని.. అలా అయితే గోవా వెళ్లడం ఎందుకని జోకులు వేస్తున్నారన్నారు. రాజీవ్ కంప్యూటర్ కనిపెట్టాడని అంటాడని.. దిల్‌సుఖ్‌నగర్‌లో విమానాలు అమ్ముతారని.. రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉండీ ఇలా

- మిగతా 2వ పేజీలో



## లడాయి లడఖ్‌లో సాధారణ పరిస్థితులు..

(మొదటి పేజీ తరువాయి)

ప్రక్రియను ఇరువర్గాలు ప్రారంభించాయి. భారత సైనికులు తమ పరికరాలను తిరిగి తీసుకురావడం ప్రారంభించారు. తూర్పు లడఖ్‌లోని లైన్ ఆఫ్ యాక్చువల్ కంట్రోల్ పై ఒప్పందం తర్వాత ఈ ప్రక్రియ ప్రారంభమైంది. పెట్రోలింగ్, బలగాల ఉపసంహారణపై ఇరు దేశాల మధ్య ఒప్పందాలు జరిగాయి. గత నాలుగేళ్లుగా ఇరు దేశాల మధ్య ప్రతిష్టంభన నెలకొంది. ఈ ఒప్పందం తర్వాత, ప్రతిష్టంభనను ముగించడంలో పెద్ద విజయం సాధించాయి. 2020 జూన్‌లో గాల్వన్ వ్యాలీలో చైనా - భారతదేశ సైనికుల మధ్య ఘర్షణ జరిగిన సంగతి తెలిసిందే. ఈ ఘర్షణ తర్వాత భారత్, చైనాల మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. గాల్వన్‌లో ఇరుపక్షాల మధ్య జరిగిన సైనిక ఘర్షణలు ఇటీవలి కాలంలో అత్యంత తీవ్రమైనవి. ఆర్మీ అధికారి ప్రకారం, రెండు దేశాల సైన్యాల మధ్య ప్రాంతాల పరిస్థితి, పెట్రోలింగ్ ఏప్రిల్ 2025 లోపు సాధారణ పరిస్థితికి తిరిగి వస్తుందని భావిస్తున్నారు.

## కులగణన తర్వాతే కేంద్రంపై యుద్ధం

(మొదటి పేజీ తరువాయి)

మీరంతా కష్టపడితేనే ఈ బాధ్యత వచ్చిందని రేవంత్ చెప్పారు. పార్టీ ఎజెండాతోనే ప్రజల్లోకి వెళ్లాలని చెప్పారు. పార్టీ విధానాన్ని అమలు చేయడమే మన ప్రభుత్వ విధానమన్నారు. రేవంత్‌రెడ్డి చట్టాన్ని అమలు చేస్తాడు తప్ప%ొ% వ్యక్తిగత ఎజెండాతో పని చేయడని స్పష్టం చేశారు. తెలంగాణలో ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడుతుందనీ, సామాజిక, ఆర్థిక రాజకీయ కులగణన చేస్తామని సెప్టెంబర్ 17న తుక్కుగూడ సభలో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ మాట ఇచ్చారని గుర్తు చేశారు. రాజకీయాల్లో ఎన్ని ఒడిదుడుకులు వచ్చినా, అడ్డంకులు సృష్టించినా ప్రజలకు ఇచ్చిన మాట నెరవేర్చడంలో సోనియమ్మ సఫలీకృతమయ్యారని తెలిపారు. రాష్ట్రాన్ని ఏర్పాటు చేసి ఇచ్చిన మాట నెరవేర్చారని గుర్తు చేశారు. గాంధీ కుటుంబం ఒక మాట ఇస్తే హరిహరాదులు అడ్డొచ్చినా అది నెరవేర్చి తీరుతుందన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట నిలబెట్టడం ఇక్కడున్న ప్రతీ ఒక్కరి బాధ్యత అన్నారు. రేవంత్‌రెడ్డినా, మహేష్‌కుమార్ గౌడా అనేది ముఖ్యం కాదనీ, మల్లికార్జున ఖర్గే, రాహుల్ గాంధీ ఇచ్చిన మాటను నిలబెట్టే వారసులమని స్పష్టం చేశారు. అందుకే కాంగ్రెస్ పార్టీ ఐడియాలజీతో సంబంధం ఉన్న నిరంజన్‌ను బీసీ కమిషన్ చైర్మెన్‌గా నియమించుకున్నామని తెలిపారు. పని చేయాల్సిన బాధ్యత అధికారులపై ఉన్నా%ొ% ప్రతీ క్షణం సమన్వయం చేసుకోవాల్సిన బాధ్యత మనపై ఉందని దిశానిర్దేశం చేశారు. కుల గణనపై సమన్వయం చేసుకునేందుకు 33 జిల్లాలకు 33 మంది పర్యవేక్షకులను నియమించాలని పార్టీకి సూచించారు.

### బాధ్యతగా పని చేయండి

'బాధ్యతగా పని చేయండి. మీ కష్టానికి ఫలితం తప్పకుండా ఉంటుంది' రేవంత్ అన్నారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట అమలు చేసే క్రమంలో ఎవరు అభ్యంతరకరంగా వ్యవహరించినా వారిని పార్టీ క్షమించబోదని హెచ్చరించారు. దేశానికి తెలంగాణ ఒక మోడల్‌గా మారాలనీ, ఆ దిశగా ఈ కార్యక్రమాన్ని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. తెలంగాణ మోడల్ దేశంలో రాహుల్ గాంధీని ప్రధానిని చేసేలా ఉంటుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

ప్రతిపక్షాలను ఎన్ని అడ్డంకులు సృష్టించినా డీఎస్సీ పూర్తి చేసి ఉద్యోగ నియామక పత్రాలు అందించాయని తెలపారు. రాజకీయ మనుగడ కోసం అడ్డంకులు సృష్టించినా పదినెలల్లో 50వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు.

### గ్రూప్ 1పై ప్రతిపక్షాలు అపోహలు సృష్టించాయి

గ్రూప్ 1 విషయంలోనూ ప్రతిపక్షాలు రకరకాల అపోహలు సృష్టించి అడ్డుకోవాలని ప్రయత్నించారని రేవంత్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. జీవో ఇచ్చినపుడు, నోటిఫికేషన్ ఇచ్చినప్పుడు, ప్రిలిమ్స్ ఫలితాలు ఇచ్చినపుడు కోర్టుకు పోలేదన్నారు.

కానీ మెయిన్స్ నిర్వహించే సందర్భంలో జీవో 29పై కోర్టుకు వెళ్లి అడ్డుకోవాలని చూశారని తెలిపారు. సుప్రీంకోర్టు కూడా వారి పిటిషన్‌ను కొట్టేసిందన్నారు. కొంతమంది అగ్రవర్ణాల కోసమే గ్రూప్ 1 నిర్వహిస్తున్నారనీ, బలహీన వర్గాలకు అన్యాయం చేస్తున్నారని ఒక వాదన తీసుకొచ్చారని తెలిపారు. సెలక్ట్ అయిన 31,383 మందిలో 10శాతం లోపు మాత్రమే అగ్రవర్ణాలు ఉన్నారనీ, 57.11 శాతం బీసీలు,15.38 శాతం ఎస్సీలు, 8.87 శాతం ఎస్టీలు, 8.84 ఈడబ్ల్యూఎస్ కోటాలో సెలక్ట్ అయ్యారని తెలిపారు. స్పోర్ట్స్ కోటాలో 20 మంది సెలక్ట్ అయ్యారని సీఎం రేవంత్‌రెడ్డి వివరించారు.

### సోషల్ ఎకనామిక్ సర్వే పేదలకు 'చేయూత' : డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క

సోషల్ ఎకనామిక్ సర్వే ద్వారా ఆర్థికంగా వెనకబడిన పేదలకు 'చేయూత' అందిస్తున్నదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క చెప్పారు. రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్నదని చెప్పారు. కులగణనతో ఇంకా వెనకబడిన వర్గాలకు ఏం చేయొచ్చని అభిప్రాయాలు తెలుసుకునేందుకు ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామన్నారు. అన్ని జిల్లాల్ల డీసీసీ అధ్యక్షులతో సమావేశాలు నిర్వహిస్తామన్నారు. మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, జూపలి కృష్ణారావు, సీనియర్ నేతలు కే కేశవరావు, వి.హనుమంతరావు, ప్రభుత్వ సలహాదారులు వేం నరేందర్‌రెడ్డి, షబ్బీర్ అలీ, ఎంపీలు మల్లు రవి, అనిల్‌కుమార్ యాదవ్, చామల కిరణ్‌కుమార్‌రెడ్డి, మధుయాష్కీగౌడ్, వివిధ కార్పొరేషన్ల చైర్మెన్లు, నాయకులు పాల్గొన్నారు.

## టీటీడీ బోర్డు చైర్మన్‌గా లబీఆర్ నాయుడు నియామకం

తిరుమల,తిరుపతి దేవస్థానం పాలకమండలి చైర్మన్‌గా బీఆర్ నాయుడు నియామకమయ్యారు. ఈ మేరకు ప్రభుత్వం ఉత్తర్వులను జారీ చేసింది. 24 మంది సభ్యులతో కూడిన బోర్డును ప్రభుత్వం ప్రకటించింది. బీఆర్ నాయుడు తెలుగు టీవీ న్యూస్ ఛానల్ అధిపతిగా కొనసాగుతున్నారు. ఏపీలో సార్వత్రిక ఎన్నికలు జరిగిన తరువాత గత వైసీపీ ప్రభుత్వం ఓడిపోవడంతో అప్పటి ప్రభుత్వ హయాంలో నియమితులైన టీటీడీ పాలక మండలి తమ పదవులకు రాజీనామా చేసింది. చివరి చైర్మన్‌గా వైసీపీ నాయకుడు భూమన కరుణాకర్‌రెడ్డి పనిచేశారు. ఎన్నికలు జరిగి నాలుగు నెలలు పూర్తికావస్తున్న ఇంకా టీటీడీ ఈవో ఆధ్వర్యంలో కార్యక్రమాలు జరుగుతున్నాయి.

# ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ దివాళీ లక్కీ డ్రా






**హుజురాబాద్, అక్టోబర్ 30**

ప్రభుత్వ రంగ ఇండియన్ ఆయిల్ కార్పోరేషన్ సికింద్రాబాద్ విక్రయ విభాగం తమ వద్ద నమోదైన కస్టమర్లను ప్రోత్సహించడానికి దీపావళి, క్రిస్మస్,సంక్రాంతి సందర్భంగా ఆయా ప్రాంతాలలో పని చేస్తున్న డీలర్ల వద్ద గ్యాస్ ఉపకరణాలు స్టౌ,సిలిండర్ ట్రాలీ,యాప్రాన్ లాంటి వస్తువులు కొనుగోలు చేస్తే డ్రా ద్వారా విజేతలకు 25 గ్రాముల వెండి నాణేలు అంద చేసే ప్రక్రియకు శ్రీకారం చుట్టింది. యే దీవాలి చాందనే వాలే కార్యక్రమం కింద ఎప్రిల్ ఒకటి నుండి సెప్టెంబరు మాసం వరకు ఇండేన్ యల్పీజి డీలర్ల వద్ద స్టౌ ఇతర ఉపకరణాలు పొందిన కస్టమర్ వివరాలను డ్రాప్ బాక్స్ లో వేసి సికింద్రాబాద్ ఇండేన్ డివిజనల్ కార్యాలయం వేదికగా ఏక కాలంలో నూట డెబ్బై మంది డీలర్లతో జూమ్ సమావేశం నిర్వహించి డ్రా కొనసాగించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఐఓసియల్ తెలంగాణ ఆంధ్ర జనరల్ మేనేజర్ యోగా రాణి సురేశ్ మాట్లాడుతూ కస్టమర్లకు ప్రోత్సాహం అందించే లక్ష్యంతో అత్యంత నాణ్యమైన ప్రమాణాలతో తయరైన గ్యాస్ స్టౌలు,సిలిండర్ ట్రాలీ,యాప్రాన్ తదితర గ్యాస్ ఉపకరణాలు ఎంపిక చేసిన వెండార్ల ద్వారా డీలర్లకు అందిస్తున్నామని తెలిపారు... ఈ గత ఎప్రిల్ నుండి సెప్టెంబర్ మాసం వరకు స్టౌలతో సహా కనెక్షన్లు పొందిన వారిని ప్రోత్సహించే లక్ష్యంతో తెలంగాణలోని ఎంపిక డీలర్ల వారిగా డ్రా నిర్వహించి ఎంపికైన కస్టమర్ కు సిల్వర్ కాయిన్ అందిస్తున్నామని తెలిపారు. పాత స్టౌ వాడుతున్న వారు హై థర్మల్ ఎనర్జీ స్టౌలు కొనగోలు చేయాలి ఆకర్షణీయమైన డిస్కౌంట్ వర్తచడంతో పాటు క్రిస్మస్ సందర్భంగా జరిగే మరో డ్రాకు అర్హులని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సికింద్రాబాద్ డివిజనల్ హెడ్ సీతేష్ కుమార్ మాట్లాడుతూ తమ కంపనీ పండుగల పూట నిర్వహిస్తున్న ఈ కార్యక్రమాని విశేష స్పందన వస్తుందన్నారు.ప్రతి కస్టమర్ డీలర్ల ద్వారా నిర్వహించే ప్రాథమిక భద్రతా తనిఖీ కార్యక్రమానికి సహకరించాలని కోరారు.విధిగా కాలం చెల్లిన సురక్ష రబ్బరు ట్యూబు మార్చాలని,గ్యాస్ లీకేజికి టోల్ ఫ్రీ నంబరు 1906 ఉపయోగించాలని,సిలిండర్ ఎప్పుడూ నిలబెట్టి వుంచాలని,కిచన్ ప్లాట్ ఫాం విధిగా వుండాలని,ప్రమాదనకి కారణమయ్య ఏ మండే వస్తువు గ్యాస్ సిలిండర్ సమీపంలో వుండొందని కోరారు. ఐఓసియల్ సీనియర్ అధికారి సుబ్బారావు మాట్లాడుతూ దేశ వ్యాప్తంగా యాభై శాతానకి పైగా గ్యాస్ కస్టమర్లు కలిగిన సంస్థ ఐఓసియల్ .అత్యంత ప్రమాణాలు కలిగిన ఉపకరణాలు అందిస్తుందని అవి ఇండేన్ డీలర్ల వద్ద లభిస్తాయని వాటిని ప్రోత్సహించాలని కోరారు.ప్రధాన పండులైన దీపావళి, క్రిస్మస్,సంక్రాంతి వరకు నిర్వహించే ఈ కార్యక్రమలాలో లక్కి డ్రా కొనసాగుతుందన్నారు. కరీంనగర్ యల్పీజి సేల్స్ ఏరియా డ్రా కార్యక్రమం మంచిర్యాల కేంద్రంగా అధికారి మిట్ట మహేశ్ పర్యవేక్షణలో జరిగింది.

హుజురాబాద్ అంబుజా గ్యాస్ ఏజన్సీలో అధినేత పి.వి.మదన్ మోహన్ కొనసాగించారు. ఈ సందర్భంగా గ్యాస్ ప్రమాదాలు కస్టమర్ అవగాహన లోపం వల్ల ముఖ్య ప్రమాణాలు పాటించని రబ్బరు ట్యూబు వాడడం వల్లే అని తెలిపారు.ఇందుకోసం ప్రభుత్వం బేసిక్ సేఫ్టీ చెక్ కార్యక్రమాలు డెలివరీ సిబ్బంది ద్వారా నిర్వహించి ఎనమిది అంశాలతో కూడి ప్రశ్నావళి ద్వారా గ్యాస్ వాడే పరిస్థితులు తెలుకుంటున్నామని తెలిపారు. సురక్ష రబ్బరు ట్యూబు వాడాలని కాలపరిమితి ఐదు సంవత్సరాలుగా వుంటుందన్నారు.విధిగా ప్రాథమిక భద్రతా తనిఖీ నిర్వహించాలని డెలివరీ సిబ్బందిని కోరాలని సూచించారు. హుజురాబాద్ అంబుజా గ్యాస్కు చెందిన గోపాలపురం నివాసి ప్రచిసియా ప్రాచి వెండి నాణేన్ని విజేతగా పొందారు. తెలంగాణ వ్యాప్తంగా జరిగిన కార్యక్రమంలో అధికారులు నాయక్,లలితా పరమేశ్వరి, వి.ఆర్ రెడ్డి,సీనియర్ యల్పీజి డీలర్లు శ్రీచరణ్, ఐలారెడ్డి, రమేశ్, రాజ్ మోహన్, ఆనంద్, సత్యనారాయణ గౌడ్,సుభాష్ రావు,వామన్ రావు,సురేందర్ వామన్ రావు ప్రభుతులు పాల్గొన్నారు.

## "ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్" ను నియమించండి

**రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించిన జస్టిస్ ఎస్.నంద**

**హైకోర్ట్ ఏకసభ్య ధర్మాసనం**

**జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు**

**ఆర్.కృష్ణయ్య వేసిన రిట్ పిటీషన్‌పై హైకోర్ట్ ఆదేశం**

**(ప్రజాతీర్పు ప్రతినిధి, హైదరాబాద్)**

స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సి. వర్గాలకు కల్పించాల్సిన రిజర్వేషన్‌ల శాతంను నిర్ణయించడానికి వీలుగా సుప్రీంకోర్ట్ రాజ్యాంగ ధర్మాసనం డాక్టర్ కె.కృష్ణమూర్తి కేసులో, త్రిసభ్య ధర్మాసనం వికాస్ కిషన్‌రావు గవాలి కేసులో వెలువరించిన ఆదేశాలను పాటించి రాష్ట్రంలో కూడా ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని తెలంగాణ హైకోర్ట్ రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించింది.ఈ మేరకు నేడు (బుధవారం నాడు) ఉదయం హైకోర్ట్ 11వ కోర్టులో జరిగిన వాదనల అనంతరం జస్టిస్ ఎస్.నంద ఏకసభ్య ధర్మాసనం ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఇందుకు సంబంధించి జస్టిస్ ఎస్.నంద ఏకసభ్య ధర్మాసనం ముందు సీనియర్ అడ్వకేట్, మాజీ అడ్వకేట్ జనరల్ బి.ఎస్.ప్రసాద్ పిటీషనర్ పక్షాన వాదనలను వినిపించారు. అనంతరం జస్టిస్ ఎస్.నంద, ఏకసభ్య ధర్మాసనం పిటీషనర్ ఆర్.కృష్ణయ్య ప్రజాప్రయోజన వ్యాజ్యంలో లేవనెత్తిన అంశాలను సమర్థించింది. కేసు పూర్వాపరాలను పరిశీలించగా.... ఇటీవల తెలంగాణ ప్రభుత్వం రాష్ట్ర బి.సి. కమిషన్‌కు స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సి. రిజర్వేషన్‌ల శాతంను నిర్ణయించేందుకు గాను ప్రత్యేకంగా బాధ్యతలను అప్పగించింది. బి.సి. కమిషన్‌నే "డెడికేటెడ్ కమిషన్"గా గుర్తింపునిచ్చింది. కాగా తెలంగాణ ప్రభుత్వం బి.సి. కమిషన్‌నే 'డెడికేటెడ్ కమిషన్'గా గుర్తించడాన్ని జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు, పూర్వ రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య తప్పుపట్టారు. బి.సి.లకు రాజకీయ రిజర్వేషన్‌లలో ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ఉండేందుకు వీలుగా హైకోర్ట్‌లో సవాలుచేస్తూ ప్రజా ప్రయోజనాల వ్యాజ్యాన్ని వేశారు. ఆర్.కృష్ణయ్య వ్యాజ్యాన్ని పరిశీలించి, వాదనలు విన్న ఏకసభ్య ధర్మాసనం రాష్ట్రప్రభుత్వం దిగువ పేర్కొన్న తీర్పులలోని సూచనల మేరకు వెంటనే చర్యలు చేపట్టాలని ఆదేశించింది. జస్టిస్ ఎస్.నంద ఏకసభ్య ధర్మాసనం ఆదేశాలలో ప్రధానంగా.... డాక్టర్ కె.కృష్ణమూర్తి తీర్పులోని పేరా%-%60, వికాస్ కిషన్‌రావు గవాలి కేసు తీర్పులోని పేరా%-%13లో సుప్రీంకోర్ట్ ఇచ్చిన ఆదేశాలను పరిగణనలోకి తీసుకొని తెలంగాణ రాష్ట్రప్రభుత్వం స్వతంత్ర ప్రతిపత్తితో "ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్" ను రెండు (02) వారాలలోగా నియమించాలని ఆదేశించింది. నియమించిన వివరాలను హైకోర్టుకు తెలపాలని ఏకసభ్య ధర్మాసనం రాష్ట్ర ప్రభుత్వానికి సూచించింది. కర్ణాటక రాష్ట్రంకు చెందిన డాక్టర్ కె.కృష్ణమూర్తి కేసు (2010) లో సుప్రీంకోర్ట్ ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ కె.జి.బాలకృష్ణన్, రాజ్యాంగ ధర్మాసనం వెలువరించిన తీర్పులోని పేరా%-%60 లో మహారాష్ట్రకు చెందిన వికాస్ కిషన్ రావు గవాలి కేసు (2021) లో సుప్రీంకోర్ట్ న్యాయమూర్తి జస్టిస్ ఖాన్ విల్కర్, త్రిసభ్య ధర్మాసనం వెలువరించిన తీర్పులోని పేరా%-%13 లో గౌరవ హైకోర్ట్ ఏకసభ్య ధర్మాసనం రాష్ట్రప్రభుత్వంను "డెడికేటెడ్ కమిషన్"ను నియమించాలని ఆదేశించడం పట్ల జాతీయ బి.సి. సంక్షేమ సంఘం అధ్యక్షులు ఆర్.కృష్ణయ్య హర్షం ప్రకటించారు. ప్రభుత్వం ఇప్పటికైనా హైకోర్ట్ తీర్పును గౌరవించి వెంటనే నిపుణలతో కూడిన "డెడికేటెడ్ కమిషన్"ను నియమించాలని ఆయన కోరారు.

## ఇప్పటికప్పుడు ఎన్నికలు వచ్చినా.. బీఆర్‌ఎస్‌కు వంద సీట్లు

(మొదటి పేజీ తరువాయి)

మాట్లాడుతూ పోతే.. గ్రూప్-1 పరీక్ష రాసేవాళ్లు ఏమైపోవాలి? అన్నారు. మల్లన్నసాగర్ బాధితులకు ఒక్క ఇల్లూ కట్టలేదని తప్పుగా మాట్లాడారని.. మల్లన్నసాగర్‌కు 50వేల ఎకరాలు కాదు.. 17వేల ఎకరాలేనన్నారు. 14వేల ఎకరాలు ప్రభుత్వ పట్టా అసైన్డ్ భూమి.. 3వేల ఎకరాలు ఫారెస్ట్ భూమి అని చెప్పారు. ఏడు గ్రామాలు ముంపునకు గురైతే 14 గ్రామాలు అయ్యాయని తెలిపారు. సీఎం ఇలా మాట్లాడుతూపోతే ఇక ఆయన మాటలను ఎవరూ నమ్మరన్నారు. తాను కొడంగల్‌లో ఒడితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని.. సన్యాసం తీసుకోకుండా ఎంపీకి ఎందుకు పోటీశారని నిలదీశారు. శుద్ధమైన నదీ జలాలకు బీఆర్‌ఎస్ అనుకూలమని.. పేదల ఇండ్ల కూల్చివేతకు వ్యతిరేకమని క్లారిటీ ఇచ్చారు. కాళేశ్వరం మంచినీళ్లు మూసీకి తీసుకురావాలన్నది కేసీఆర్ విజన్ అని తెలిపారు. కొండపోచమ్మ సాగర్ నుంచి మూసీకి నీళ్లు తెచ్చేందుకు కేసీఆర్ డీపీఆర్ చేశారన్నారు. కొండపోచమ్మ సాగర్ కాకుండా మల్లన్నసాగర్ నుంచి ఎందుకు మారుస్తున్నారని ప్రశ్నించారు. రూ.1100కోట్లతో అయ్యే పనిని రూ.7వేలకోట్ల కమిషన్ కోసం పెంచారని మండిపడ్డారు. గచ్చిబౌలిలో 450 ఎకరాలు ప్రభుత్వ భూమి ఉందని.. మూసీ బాధితులకు ఆ స్థలం ఇవ్వాలని డిమాండ్ చేశారు. రూ.75కోట్లకు ఎకరా భూమి అమ్మింది రేవంత్ ప్రభుత్వమేనన్నారు. 2013 యాక్ట్ కంటే బాగా ఇవ్వమని తాము అడుగుతున్నామన్నారు. రేవంత్ పాలనలో ఇండ్లు కూల్చారు తప్పా.. ఒక్కటైనా కట్టారా? అని హరీశ్‌రావు నిలదీశారు.

# బీసీ రిజర్వేషన్లకు డెడికేటెడ్ కమిషన్ వెంటనే ఏర్పాటు చేయాలన్న హైకోర్టు

(మొదటి పేజీ తరువాయి)

కమిషన్ ఏర్పాటుచేయాలని, ఆ మేరకు రాష్ట్ర సరార్‌కు ఆదేశాలు ఇవ్వాలని పిటిషనర్ తరఫు న్యాయవాది, మాజీ అడ్వకేట్ జనరల్ బీఎస్ ప్రసాద్ వాదించారు. బీసీ రిజర్వేషన్లపై గతంలో సుప్రీంకోర్టు జారీచేసిన మార్గదర్శకాలను, పలు రాష్ట్రాల హైకోర్టులు ఇచ్చిన ఉత్తర్వులను సోదాహరణంగా వివరించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించే బాధ్యతలను బీసీ కమిషన్‌కే రాష్ట్ర ప్రభుత్వం అప్పగించిందని, అదే 'డెడికేటెడ్ కమిషన్'గా వ్యవహరిస్తుందని పేర్కొనడంపై బీఎస్ ప్రసాద్ తీవ్ర అభ్యంతరం వ్యక్తంచేశారు. బీసీలకు రాజకీయ రిజర్వేషన్లలో ఎలాంటి ఆటంకాలు ఏర్పడకుండా ఉండేందుకు, బీసీ రిజర్వేషన్ల స్థిరీకరణకు సంబంధించిన బాధ్యతల నుంచి బీసీ కమిషన్‌ను తప్పించాలని కోరారు. అందుకోసం ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేసేవిధంగా తెలంగాణ సరార్‌కు ఆదేశాలు జారీ చేయాలని విజ్ఞప్తిచేశారు. రిజర్వేషన్ల బాధ్యతను బీసీ కమిషన్‌కు అప్పగించడం సుప్రీంకోర్టు ఐదుగురు జడ్జిల ధర్మాసనం ఇచ్చిన తీర్పుకు విరుద్ధమని నొక్కిచెప్పారు. ఈ సందర్భంగా రెండు కేసుల్లో సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను ఉటంకించారు. రాష్ట్ర చట్టాల ద్వారా కల్పించే అధిక, అసమాన రిజర్వేషన్లు న్యాయస్థానాల ఎదుట నిర్దిష్ట సవాళ్లను ఎదుర్కోవాల్సి వస్తుందని, అదే సమయంలో బీసీలకు అనుకూలంగా రిజర్వేషన్లు కల్పించే రాజ్యాంగ నిబంధనలైన ఆర్టికల్స్ 243-డీ(6), 243-టీ (6)లను కొట్టివేయడాన్ని కూడా సమర్థించలేమని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని తెలిపారు. రిజర్వేషన్ల ప్రయోజనం కోసం వెనుకబడిన తరగతులను గుర్తించడం అనేది కార్యనిర్వాహక విధి అని ధర్మాసనం తేల్చిచెప్పిందని గుర్తుచేశారు. వెనుకబాటుతనం స్వభావం, సవాళ్లపై క్షేత్రస్థాయి అధ్యయనం, విచారణను నిర్వహించేందుకు ఆర్టికల్ 340 ప్రకారం ప్రత్యేక కమిషన్లను నియమించాల్సిన అవసరమున్నదని సుప్రీంకోర్టు స్పష్టం చేసిందని హైకోర్టుకు వివరించారు. ఓబీసీలకు స్థానికసంస్థల్లో సీట్లను రిజర్వు చేయడానికి ఇదివరకు జారీచేసిన ట్రిపుల్ టెస్ట్ షరతులను రాష్ట్రం పాటించాలని, అందుకు డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయాలని సుప్రీంకోర్టు మరో కేసులో నొక్కి చెప్పిందని వివరించారు. సుప్రీంకోర్టు ఆదేశాలతో మహారాష్ట్ర ప్రభు త్వం జయంత్‌కుమార్ భాటియా నేతృత్వంలో డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటుచేసిందని గుర్తుచేశారు. డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేయకుండా బీసీ రిజర్వేషన్లను స్థిరీకరిస్తే అవి చెల్లుబాటు కాకుండా పోతాయని, స్థానిక సంస్థల్లో రిజర్వేషన్లే లేకుండా పోతాయని వివరించారు. న్యాయపరమైన ఆటంకాల్లేకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం డెడికేటెడ్ కమిషన్‌ను ఏర్పాటు చేసేలా ఆదేశాలు ఇవ్వాలని విన్నవించారు. ప్రభుత్వం తరపున అడ్వకేట్ జనరల్ సుదర్శన్‌రెడ్డి వాదనలను వినిపించారు. బీసీ కమిషన్‌కే డెడికేటెడ్ కమిషన్‌గా అధికారాలు కల్పించామని వివరించారు. దీంతో మరోసారి బీఎస్ ప్రసాద్ జోక్యం చేసుకుంటూ ఏజీ వాదనలపై అభ్యంతరం వ్యక్తం చేశారు. సుప్రీంకోర్టు ఆదేశాల ప్రకారం 340 అధికరణ ద్వారా డెడికేటెడ్ కమిషన్‌ను మాత్రమే ఏర్పాటు చేయాల్సి ఉంటుందని చెప్పారు. ప్రస్తుతమున్న బీసీ కమిషన్‌కే డెడికేటెడ్ కమిషన్ అధికారాలు కట్టబెట్టడం సుప్రీంకోర్టు ఆదేశాలకు పూర్తి విరుద్ధమని తేల్చిచెప్పారు. ఇరువురి వాదనల అనంతరం జస్టిస్ ఎస్ నంద పిటిషనర్ ఆర్ కృష్ణయ్య లేవనెత్తిన వ్యాజ్యంలోని అంశాలను సమర్థించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు కల్పించాల్సిన రిజర్వేషన్ల శాతాన్ని నిర్ణయించేందుకు సుప్రీంకోర్టు వెలువరించిన ఆదేశాలను తు.చ. తప్పకుండా పాటించాలని ప్రభుత్వానికి స్పష్టంచేశారు. సుప్రీం మార్గదర్శకాలకు కట్టుబడి ఉండాలని తేల్చి చెప్పారు. రాష్ట్రంలో కూడా ప్రత్యేక డెడికేటెడ్ కమిషన్‌ను నియమించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని ఆదేశించారు. రెండు వారాల్లో స్థాయి నివేదికను న్యాయస్థానానికి సమర్పించాలని ఉత్తర్వుల్లో స్పష్టం చేసింది. తదుపరి విచారణను నవంబర్ 21వ తేదీకి వాయిదా వేశారు.

# నేను ఆయనను దేవుడిలా భావిస్తే.. ఆయన నన్ను ఎగతాళి చేస్తారా..? : అజిత్ పవార్

మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా బాబాయ్, అబ్బాయ్ మధ్య వార్ జరుగుతోంది. అజిత్ పవార్ ఎన్సీపీని చీల్చిన విషయాన్ని గుర్తుచేసుకుని శరద్‌పవార్ విమర్శలు గుప్పించగా.. నేను ఆయనను దేవుడిలా భావిస్తుంటే.. ఆయన నన్నే ఎగతాళి చేస్తారా..? అని అజిత్ పవార్ అసహనం వ్యక్తం చేస్తున్నారు. తన గురించి తన బాబాయ్ శరద్ పవార్ వ్యంగ్యంగా స్పందించడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయన నన్ను అలా వెక్కిరించడం చాలా బాధించిందని అన్నారు. 'నేను శరద్‌పవార్ ను దేవుడిలా భావిస్తున్నాను. కానీ ఆయన మాత్రం కర్చీఫ్‌తో కళ్లు తుడుచుకుంటూ నా ప్రసంగాన్ని వెక్కిరించారు. ఎవరో చిన్న నేతలు అలా చేస్తే ఏమోకానీ.. ఆయన లాంటి అనుభవజ్ఞుడు నన్ను అలా ఎగతాళి చేయడం చాలా మందికి నచ్చలేదు. ఓ కార్యక్రమంలో అమ్మపేరు చెప్పగానే నేను ఉద్వేగానికి గురయ్యాను. కన్నీరొచ్చింది. అది సహజం. కొన్నిసార్లు అలా జరుగుతుంది. రాజ్ ఠాక్రే మాత్రమే అలా అనుకరిస్తారని నేను అనుకునేవాడిని. కానీ శరద్ పవార్ కూడా అలాగే వ్యవహరించారు' అని అజిత్ పవార్ ఆవేదన వెలిబుచ్చారు. కాగా ఇటీవల ఓ కార్యక్రమంలో మాట్లాడిన అజిత్‌పవార్ ఉద్వేగానికి గురయ్యారు. కర్చీఫ్ తీసుకొని ముఖం తుడుచుకున్నారు. దాన్ని తాజాగా శరద్ పవార్ అనుకరిస్తూ అజిత్ పవార్‌పై విమర్శలు




గుప్పించారు. తాను తన సోదరుల సహకారంవల్లే పూర్తిస్థాయిలో రాజకీయాలపై దృష్టి పెట్టగలిగానని.. వారి పిల్లలపట్ల ఎప్పుడూ వివక్ష చూపలేదని అన్నారు. పార్టీలో ఉన్న పలువురు నేతలకు ఉన్నత పదవులు ఇచ్చినా.. తన కుమార్తె సుప్రియా సూలేకు ఒక్క పదవి కూడా అప్పగించలేదని పేర్కొన్నారు. తాను స్థాపించిన ఎన్సీపీ గుర్తును తనకు కాకుండా చేసి కోర్టుకు లాగారని ఆవేదన వ్యక్తంచేశారు. ఎన్నికల్లో గెలుపొంది నాలుగు సార్లు డిప్యూటీ సీఎంగా పనిచేసినా అజిత్ పవార్‌కు పదవిపై కాంక్ష తగ్గలేదని శరద్‌పవార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. ఉప ముఖ్యమంత్రి పదవిని దక్కించుకోవడానికి ఆయన ఇతరులతో చేయి కలపడాన్ని తప్పుపట్టారు. నాలుగు సార్లు పదవిలో ఉండి కూడా ఒక్కసారి పదవి దూరమైతే దానికోసం కుటుంబాన్ని చీల్చుతారా..? అని తీవ్రస్థాయిలో మండిపడ్డారు.

## సల్మాన్ ఖాన్‌ను చంపేస్తామని బెదిరింపులు.. బాంద్రాలో ఓ వ్యక్తిని అరెస్టు చేసిన పోలీసులు



రూ. 2కోట్లు ఇవ్వకపోతే చంపేస్తామంటూ బాలీవుడ్ నటుడు సల్మాన్ ఖాన్ బెదిరింపులు వచ్చిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ముంబయి పోలీసులు కేసు నమోదు చేరసి దర్యాప్తు చేపట్టారు. ఈ క్రమంలో ఓ వ్యక్తిని అదుపులోకి తీసుకున్నారు. గుర్తు తెలియని వ్యక్తి నుంచి ముంబయి ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు ఓ సందేశం వచ్చింది. రూ. 2కోట్లు ఇవ్వకపోతే సల్మాన్ ఖాన్‌ను చంపేస్తామంటూ బెదిరింపులు వచ్చినట్లు పోలీసు వర్గాలు పేర్కొన్నాయి. కేసు నమోదు చేసి విచారణ చేపట్టిన పోలీసులను.. ముంబయి బాంద్రా ప్రాంతంలో ఓ నిందితుడిని అరెస్ట్ చేశారు. ఈ నెల ప్రారంభంలో రూ. 5కోట్లు ఇవ్వకపోతే చంపేస్తామంటూ ముంబయి ట్రాఫిక్ పోలీసుల వాట్సాప్ హెల్ప్‌లైన్ డెస్క్‌కు బెదిరింపులు వచ్చాయి. ఆ తర్వాత పోలీసులు జంషెడ్‌పూర్‌కు చెందిన ఓ వ్యక్తిని అరెస్టు చేశారు. ఇటీవల కొద్దికాలం లారెన్స్ బిష్ణోయ్ గ్యాంగ్ నుంచి సల్మాన్‌కు బెదిరింపులు వస్తున్నాయి. అంతకుముందు గుర్తు తెలియని దుండగులు సల్మాన్ ఇంటి వద్ద కాల్పులు కలకలం సృష్టించాయి. ఆ తర్వాత సల్మాన్ స్నేహితుడు, ఎన్సీపీ నేత సిద్ధిఖీని హత్య చేయగా.. అది తమపనేనని లారెన్స్ గ్యాంగ్ ప్రకటించింది. ఆ తర్వాత జీషన్ సిద్ధిఖీకి సైతం బెదిరింపులు రాగా.. యూపీ నోయిడాకు చెందిన వ్యక్తిని ముంబయి పోలీసులు అరెస్ట్ చేశారు. అయితే, సల్మాన్‌కు సంబంధించిన వ్యవహారాలకు దూరంగా ఉండాలంటూ సిద్ధిఖీ కుమారుడితో పాటు పలువురికి గ్యాంగ్ హెచ్చరికలు చేసింది.

## పండుగలను బీజేపీ రాజకీయం చేస్తోంది.. అయోధ్య దీపోత్సవానికి ఆహ్వానించలేదు: అవధేష్ ప్రసాద్



లక్నో: పండుగలను బీజేపీ రాజకీయం చేస్తోందని ఉత్తరప్రదేశ్‌లోని ఫైజాబాద్ ఎంపీ అవధేష్ ప్రసాద్ విమర్శించారు. స్థానిక ఎంపీ అయిన తనను అయోధ్య దీపోత్సవానికి ఆహ్వానించలేదని ఆరోపించారు. సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) ఎంపీ అయిన అవధేష్ ప్రసాద్ దీపోత్సవానికి వచ్చేందుకు సిద్ధంగా లేరన్న ఒక స్వామీజీ వ్యాఖ్యలపై ఆయన స్పందించారు. ఆ రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీజేపీపై మండిపడ్డారు. 'దీపావళి పండుగను బీజేపీ రాజకీయం చేస్తోంది. ప్రజలను విభజిస్తున్నది. దీపోత్సవ్ కార్యక్రమం కోసం నాకు ఎలాంటి పాస్ లేదా ఆహ్వానం అందలేదు. ఈ పండుగ ఏ ఒక్క వర్గానికో, పార్టీకో చెందినది కాదు. ఈ పండుగను అందరం కలిసి జరుపుకుంటాం. నాకు ఆహ్వానం అందకపోయినా అయోధ్యకు వెళ్తా' అని అన్నారు. కాగా, ఎంపీ అవధేష్ ప్రసాద్, దీపావళి సందర్భంగా అయోధ్య ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. అయోధ్య ఉన్న ఫైజాబాద్ లోక్‌సభ స్థానం ప్రజలకు తాను ప్రాతినిధ్యం వహించడం గొప్ప అదృష్టమని చెప్పారు. 'మా పండుగలన్నింటినీ సోదర భావంతో మేం జరుపుకుంటాం. దురదృష్టవశాత్తు పండుగల పేరుతో ప్రజలను విభజించాలని, రాజకీయం చేయాలని బీజేపీ కోరుకుంటున్నది' అని విమర్శించారు.

# స్పెయిన్‌లో వరద బీభత్సం



యూరప్ దేశం స్పెయిన్ ప్రకృతి ప్రకోపానికి గురైంది. ఇంతకుముందెన్నడూ లేనంత స్థాయిలో భారీ వర్షాలు, వరదలు ఆ దేశ తూర్పు, దక్షిణ ప్రాంతాన్ని ముంచెత్తాయి. అనేక గ్రామాలు నదులను తలపిస్తున్నాయి. రెండు రోజులుగా ప్రజలు ఇండ్లల్లో బిక్కుబిక్కుమంటూ గడపాల్సి వస్తున్నది. పలు పట్టణాలు, గ్రామాల్లో వరద ధాటికి కార్లు, పెద్ద పెద్ద కంటైనర్లు సైతం కొట్టుకుపోయాయి. వివిధ చోట్ల జరిగిన ప్రమాదాల్లో మరణించిన వారి సంఖ్య బుధవారం నాటికి 72కు చేరుకుందని, మృతుల సంఖ్య మరింత పెరగవచ్చునని అత్యవసర సేవల విభాగం వెల్లడించింది. అనేక పట్టణాల్ని వరద నీరు ముంచెత్తిందని, ప్రమాదం అంచున ఉన్నాయని స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ తెలిపారు. 'ఎలుకల మాదిరి మేమంతా ఇండ్లల్లో చిక్కుకుపోయాం. వీధుల్లో నీరు మూడు మీటర్ల ఎత్తుకు చేరుకుంది' అని వాలెన్సియా పట్టణ మేయర్ రికార్డో గాబ్లడాన్ చెప్పారు.

# సిద్ధరామయ్యపై పరువునష్టం దావా

### కోర్టుకెక్కిన ముడా స్కామ్ ఫిర్యాదుదారు తనను బ్లాక్‌మెయిలర్ అన్నారని ఆరోపణ

కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్యపై అడ్వకేట్ టీజే అబ్రహం బుధవారం పరువు నష్టం దావా వేశారు. సిద్ధరామయ్య తనను బ్లాక్‌మెయిలర్ అని నిందించారని ఆరోపిస్తూ ప్రత్యేక కోర్టును ఆశ్రయించారు. ముడా కుంభకోణంలో సిద్ధరామయ్యపై విచారణకు అనుమతించాలని గవర్నర్ థావర్‌చంద్ గెహ్లోట్‌కు ఫిర్యాదు చేసిన వారిలో అబ్రహం ఒకరు. ఈ సందర్భంగా అబ్రహం మాట్లాడుతూ%ఔ% 'నా మీద ప్రతీకారం తీర్చుకోవాలనే ఉత్సాహంతో సిద్ధరామయ్య నన్ను బ్లాక్‌మెయిలర్ అని, నాకు చెడు చరిత్ర ఉందని బహిరంగంగా వ్యాఖ్యానించారు. మీరు(సిద్ధరామయ్య) చట్టవిరుద్ధంగా ముడా నుంచి 14 స్థలాలను పొంది నన్ను బ్లాక్‌మెయిలర్ అంటున్నారు. నేను మీపై కోర్టులో



పరువు నష్టం దావా వేశాను. మీరు ఎలా తప్పించుకుంటారో చూస్తా' అని వ్యాఖ్యానించారు.

### ముడాలో భారీ అవినీతి: బీజేపీ ఎంపీ

ముడా కుంభకోణం చాలా లోతైనదని, ముడాలో భారీ ఎత్తున అవినీతి జరిగిందనే విషయం రోజురోజుకూ స్పష్టమవుతున్నదని బీజేపీ రాజ్యసభ సభ్యుడు లహర్ సింగ్ సిరోయా పేర్కొన్నారు. బుధవారం ఆయన బెంగళూరులో మాట్లాడుతూ%ఔ% ముడా స్కామ్ కేవలం సిద్ధరామయ్య కుటుంబానికి 14 స్థలాల కేటాయింపునకు మాత్రమే పరిమితం కాదని, ఈ కుంభకోణం చాలా లోతైనదనే తన అనుమానాలు నిజం అవుతున్నాయని పేర్కొన్నారు. ముఖ్యమంత్రి పదవికి సిద్ధరామయ్య రాజీనామా చేసి విచారణను ఎదుర్కోవాలని ఆయన డిమాండ్ చేశారు. ముడా కుంభకోణంలో ప్రస్తుత కాంగ్రెస్ ఎంపీ, అప్పటి ముడా డిప్యూటీ కమిషనర్ కుమార నాయక్ పాత్ర ఉందని ఆరోపించారు.



## 25 రోజుల పసిబిడ్డను.. 30 వేలకు అమ్మిన తండ్రి

పేదరికంతో బాధపడుతున్న ఒక వ్యక్తి 25 రోజుల పసిబిడ్డను రూ. 30,000కు అమ్మాడు. ఈ విషయం తెలుసుకున్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) వెంటనే స్పందించింది. ఒక డాక్టర్ ఇంటి నుంచి ఆ శిశువును అధికారులు రక్షించారు. అస్సాంలోని ధేమాజీ జిల్లాలో ఈ సంఘటన జరిగింది. అక్టోబర్ 4న దిబ్రూగఢ్‌లోని అస్సాం మెడికల్ కాలేజీ హాస్పిటల్‌లో ఒక మహిళ ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అయితే పేదరికం, ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న తల్లిదండ్రులైన ధిమాన్ బోరా, సబితా బోరా ఆడ పిల్లను భారంగా భావించారు. శిశువును ఆ హాస్పిటల్‌లో వదిలి అక్కడి నుంచి పారిపోయారు. కాగా, చైల్డ్ హెల్ప్‌లైన్‌కు ఈ సమాచారం తెలిసింది. దీంతో చైల్డ్ వెల్ఫేర్ కమిటీ (సీడబ్ల్యూసీ) దీనిపై స్పందించింది. శిశువు పేరెంట్స్‌ను గుర్తించి తమ వద్దకు రావాలని ఆదేశించింది. భయపడిన తల్లిదండ్రులు మెడికల్ కాలేజీ హాస్పిటల్ నుంచి ఆ శిశువును తిరిగి పొందారు. అయితే పెగు సోహారియా, ఆమె భర్తకు ఆ పసికందును రూ. 30,000కు అమ్మేశారు. మరోవైపు చైల్డ్ వెల్ఫేర్ కమిటీకి ఈ విషయం తెలిసింది. దీంతో సిలాపత్తర్‌లోని డాక్టర్ చంద్రజిత్ డోలే ఇంట్లో ఉన్న ఆ శిశువును రక్షించి స్వాధీనం చేసుకున్నారు. శిశువు విక్రయంలో బుబుల్ బోరా, దిలీప్ సైకియా కీలక పాత్ర ఉందని అధికారులు గుర్తించారు. పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## భారత్‌లో ఫ్రాన్స్ రాయబారి ఫోన్ చోరీ.. నలుగురు అరెస్ట్



భారత్‌లో ఫ్రాన్స్ రాయబారి థియెర్రీ మథవ్‌కు షాకింగ్ అనుభవం ఎదురైంది. కుటుంబంతో దేశ రాజధాని ఢిల్లీలోని ఓ ప్రముఖ ప్రాంతంలో షాపింగ్‌కు వెళ్లిన సమయంలో ఆయన ఫోన్ చోరీకి గురైంది. పాకెట్‌లో ఉన్న థియెర్రీ ఫోన్‌ను కొందరు వ్యక్తులు దొంగిలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అక్టోబర్ 20న థియెర్రీ తన భార్యతో కలిసి ఢిల్లీలోని ఫేమస్ చాందినీ చౌక్ ఏరియాలో షాపింగ్‌కు వెళ్లారు. అక్కడ జైన్ మందిరం సమీపంలో ఆయన జేబులో ఉన్న మొబైల్ ఫోన్‌ను ఎవరో దొంగిలించారు. ఈ ఘటనపై థియెర్రీ ఆన్‌లైన్ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఆ మరుసటి రోజున అంటే అక్టోబర్ 21న ఫ్రాన్స్ రాయబార కార్యాలయం పోలీసులకు ఫిర్యాదు చేసింది. రంగంలోకి దిగిన పోలీసులు సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా చాందినీ చౌక్ ప్రాంతంలో నిందితుల కోసం జల్లెడ పట్టారు. ఫోన్ దొంగతనం చేసింది నలుగురు వ్యక్తులని గుర్తించారు. వారిని అరెస్ట్ చేసి ఫోన్‌ను రికవరీ చేశారు. నిందితులైన నలుగురి వయస్సు 20 నుంచి 25 ఏళ్ల మధ్య ఉంటుందని పోలీసులు వెల్లడించారు. వీరంతా యమునా నది ఒడ్డున ఉన్న ప్రాంతంలో నివసిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుతం కేసు దర్యాప్తు కొనసాగుతోందన్నారు. ఢిల్లీలోని ప్రముఖ ప్రాంతాల్లో ఒకటైన చాందినీ చౌక్‌లో ఓ దేశ రాయబారి ఫోన్ చోరీకి గురి కావడం ప్రస్తుతం హాట్ టాపిక్‌గా మారింది.




## ఇది దీపాల పండుగ.. పటాసుల పండుగ కాదు : అర్వింద్ కేజ్రీవాల్

దీపావళి పండుగ అంటే దీపాలు వెలిగించి జరుపుకునే పండుగ అని, పటాసులు కాల్చే పండుగ కాదని ఆమ్ ఆద్మీ పార్టీ కన్వీనర్, ఢిల్లీ మాజీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు. ఈ పండుగ సందర్భంగా ఎవరూ పటాసులు కాల్చవద్దని ఆయన విజ్ఞప్తి చేశారు. పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని ఆయన చెప్పారు. పటాకులు కాల్చవద్దని, దీపాలు వెలిగించాలని సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా చెబుతున్నాయని ఆయన గుర్తుచేశారు. 'పర్యావరణం పాడవుతుందనే ఉద్దేశంతో సుప్రీంకోర్టు, హైకోర్టు కూడా పటాసులు కాల్చవద్దని, దీపాలు వెలిగించాలని సూచిస్తున్నాయి. ఇది దీపాలు వెలిగించే పండుగ, పటాసుల పండుగ కాదు. పటాసులు కాల్చవద్దని చెప్పడం అంటే ఎవరికో అనుకూలంగా మాట్లాడినట్టు కాదు. కాలుష్యం పెరిగితే మన పిల్లల ఆరోగ్యాలు చెడిపోతాయి. ఇందులో హిందూ, ముస్లిం ఆలోచన లేదు. ప్రతి ఒక్కరికీ వారి జీవితం ముఖ్యం' అని అర్వింద్ కేజ్రీవాల్ అన్నారు.

## ఖలిస్తానీలను చంపించింది అమిత్ షానే : కెనడా మంత్రి

కెనడా లో ఉన్న సిక్కు వేర్పాటువాదల ఏరివేతకు ప్లాన్ వేసింది భారత హోంశాఖ మంత్రి అమిత్ షా అని కెనడా ప్రభుత్వం ఆరోపించింది. ప్రధాని మోదీకి సన్నిహితుడైన అమిత్ షా .. సిక్కు వేర్పాటువాదులను టార్గెట్ చేసినట్లు ఆ దేశం పేర్కొన్నది. కెనడా చేసిన ఆరోపణలను భారత ప్రభుత్వం కొట్టిపారేసింది. ఖలిస్తానీల ఏరివేత వెనుక అమిత్ షా పాత్ర లేదని భారత ప్రభుత్వం స్పష్టం చేసింది. సిక్కు వేర్పాటువాదులను షా టార్గెట్ చేసిన విషయాన్ని కెనడా విదేశాంగ శాఖ మంత్రి డేవిడ్ మారిసన్ తొలుత అమెరికాకు చేరవేశారు. అమెరికాకు చెందిన వాషింగ్టన్ పోస్టు పత్రికకు ఆ సమాచారం ఇచ్చింది తానే అని డేవిడ్ పార్లమెంటరీ ప్యానెల్ భేటీలో తెలిపారు. సిక్కు వేర్పాటువాదుల హత్యకు ప్లాన్ వేసిన వ్యక్తి షానేనా అని ఓ జర్నలిస్టు అడిగారని, అయితే ఆ వ్యక్తికి అవునని తాను సమాధానం ఇచ్చినట్లు మారిసన్ తెలిపారు.



## పదవి విరమణ పొందిన సేవకురాలికి సన్మానం.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 30)**

నిర్మల్ జిల్లా కుబీర్ మండల తాసిల్దార్ కార్యాలయంలో గత 16 సంవత్సరాల నుండి (బంట్రోతు) గౌసియ బేగం విధులు నిర్వర్తిస్తున్నారు. బుధవారం ఆమె పదవి విరమణ పొందినందుకు కార్యాలయ సిబ్బంది ఆమెను సన్మాన కార్యక్రమం ఏర్పాటు చేసి ఆమెకు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఆమె సేవలను కొని ఆడారు. ఆమె శేష జీవితాన్ని ఆయురారోగ్యాలతో సుఖశాంతులతో గడపాలని ఆకాంక్షించారు. అనంతరం సన్మాన గ్రహీత గౌసియా బేగం మాట్లాడుతూ తన పదవి కాలంలో తోటి అధికారులు నా కుటుంబం లాగా తనను ఆదరించారని అందరికీ పేరుపేరునా ధన్యవాదములు తెలుపుకున్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో తహసీల్దార్ మంజు సోము, ఎంఆర్ ఐ లు మెస్రం నిరుమల గంగాధర్ జూనియర్ అసిస్టెంట్ లు తాహేరుద్దీన్ అక్షయ్ కుమార్ ,ముత్తన్న,నరేష్ చంద్ర కాంత్, విఆర్ఎ లు ఖలీల్ ఉద్దీన్, పందరి గణేష్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## డా. గురువారెడ్డిని సన్మానించిన ఎమ్మార్పీఎస్ నాయకులు

**ఎండపల్లి, అక్టోబర్ 30( ప్రజా తీర్పు ప్రతినిధి )**

జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలోని కొండాపూర్ గ్రామ వాస్తవ్యులు ప్రముఖ శస్త్ర చికిత్స వైద్య నిపుణులు( సూర్య నర్సింగ్ హెూమ్, జగిత్యాల) డా. డి. గురువారెడ్డి ఇటీవల జరిగిన రాష్ట్ర ఐఎంఏ ఉపాధ్యక్ష ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలుపొందగా ఉమ్మడి వెల్గటూర్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు చెన్న కుమారస్వామి ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ నాయకులు డా.గురువా రెడ్డి ని శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఎనగందుల సంతోష్, వంశీ, లింగంపల్లి విష్ణు, బచ్చుల వినయ్ తదితరులు పాల్గొన్నారు.




## బదిలీపై వెళ్లిన డిఆర్వో అధికారికి సన్మానించిన జిల్లా కలెక్టర్.

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 30)**

నిర్మల్ జిల్లా కలెక్టరేట్లో డిఆర్ఓగా బాధ్యతలు నిర్వహిస్తున్న భుజంగరావు ఖమ్మం జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటుచేసిన ఆత్మీయ సన్మాన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ పాల్గొని డిఆర్ఓ భుజంగరావుకు మెమొంటో అందజేసి శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ (రెవిన్యూ) ఆర్డీవో కోమల్ రెడ్డి, అధికారులు, తహసిల్దార్లు, కలెక్టరేట్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## దిగంబర్ మాశెట్టి వార్ మృతి పట్ల సంతాపం తెలిపిన మున్సిపల్ పాలక వర్గం

### కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 30)**

భైంసా మాజీ మున్సిపల్ చైర్మన్ దిగంబర్ మాశెట్టివార్ ఇటీవల మృతి చెందడంతో భైంసా మున్సిపల్ పాలక వర్గం చైర్మన్ సభియా భేగం అధ్యక్షతన ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసి ఆయన మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారు.మాశెట్టివార్ చిత్ర పటానికి పూల మాల వేసి నివాళులు అర్పించి రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పవార్ రామరావ్ పటేల్, మున్సిపల్ వైస్ చైర్మన్ జాబీర్ అహ్మద్ మాట్లాడుతూ 10 సంవత్సరాలపాటు మున్సిపల్ చైర్మన్ గా అయన చేసిన సేవలు అమోఘం అన్నారు.1981 నుండి 1992 వరకు మున్సిపల్ అభివృద్ధి కి పాటు పడ్డారన్నారు. అయన ఆత్మకు శాంతి కలగాలని కుటుంబ సభ్యులకు మనోధైర్యం ఇవ్వాలని కోరారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ అధికారులు, కౌన్సిలర్ లు పాల్గొన్నారు.



# సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 30**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర కుటుంబ సర్వే విజయవంతంగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ అన్నారు. వచ్చే నెల 6 నుండి మొదలయ్యే సమగ్ర ఇంటింటి సర్వే కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లాలోని తాసిల్దార్లు, ఎంపీడ వోలు, ఎంపీవోలు, మండల సాటిస్టికల్ ఆఫీ సర్స్, మండల ప్రత్యేక అధికారులు మరియు మున్సిపల్ కమిషనర్లకు ఐడిఓసి కార్యాలయం సమావేశ మంది రంలో శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ప్రభుత్వం చేపట్టే సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లక్షల మంది జీవితాల్లో మార్పు తీసుకుని వస్తుందని, అధికారులు వివరాలను సేకరించే క్రమంలో జాగ్రత్తలు పాటించాలని అన్నారు.ఈ సర్వేలో ప్రజల సామాజిక, ఆర్థిక, విద్య, ఉపాధి రాజకీయ, కుల వివరాలను సేకరించాలని అన్నారు. ప్రజల యొక్క జీవనస్థితి ఇతర పరిస్థితులను తెలుసుకునేందుకు ప్రభుత్వం ఈ సర్వే చేపడుతుందన్నారు. దీని ద్వారా ప్రజా సమస్యలు తెలుసుకుని పరిష్కార మార్గాలను గుర్తించడమే ప్రభుత్వ



లక్ష్యం అని అన్నారు.ఈ సర్వేలో ప్రజల నుండి తీసుకో వలసిన వివరాలు, ఇతర అంశాలపై ఎన్యుమరేటర్లు మరియు సూపర్వైజర్లకు అవగాహన ఉండాలనిఅన్నారు. సర్వేలో భాగంగా ప్రతి బ్లాక్ లోని అన్ని కుటుంబాల వివరాలను కచ్చితంగా నమోదు చేయాలన్నారు. ఎన్యుమరేటర్లు వారికి కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ లో ప్రతి కుటుంబాన్ని క్రమ పద్ధతిలో జాబితా తయారు చేయాలన్నారు. ప్రతి ఇంట్లో నివసించే వారి సంఖ్య, ఇంటి నెంబరు, ఇంటి యజమాని, పేరు, రేషన్ కార్డ్ , ఆధార్ కార్డ్ తదితర వివరాలు ఫారంలో నమోదు చేయాలన్నారు. ఇంటి సర్వే పూర్తి అయిన వెంటనే వివరాలు నింపిన స్టిక్కర్ని ఇంటి గోడపై అతికించాలన్నారు. ఎన్యుమరేషన్ సమయంలో కుటుంబ యజమాని వద్ద నుండి సేకరించిన సమాచారం గోప్యంగా ఉంచడం జరుగుతుందని వారికి తెలియజేయాలి అని అన్నారు. ఎన్యుమరేషన్ అయిన తర్వాత నింపిన షెడ్యూల్ ఫారం ను జాగ్రత్తగా భద్రపరచాలని, ఎన్యుమరేటర్ తనకు నిర్దేశించిన డేటా ఎంట్రీ కేంద్రానికి వెళ్లి ఆపరేటర్ తో డేటా ఎంట్రీని ని పూర్తి చేయించాలని అన్నారు. డేటా ఎంట్రీ సమయంలో ఎటువంటి పొరపాట్లు తావు లేకుండా జాగ్రత్తగా నమోదు చేయాలన్నారు. ఎంటర్ చేసిన డేటాను ఎట్టి పరిస్థితుల్లో ఎవరితో పంచుకోకూడదని సిబ్బంది కి ఆదేశించారు. సర్వే సమయంలో ఎటువంటి సమస్యలు తలెత్తిన వెంటనే పై అధికారులకు తెలియజేయాలని కలెక్టర్ తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్ మరియు సిపిఓ సంజీవరావు పాల్గొన్నారు.




## సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలి....

### జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్.


**(ప్రజాతీర్పు జిల్లాప్రతినిధి నిర్మల్ అక్టోబర్ 30)**

సమగ్ర ఇంటింటి సర్వేను పకడ్బందీగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సామాజిక, విద్య, ఉద్యోగ, ఆర్థిక, రాజకీయ అంశాలపై ఇంటింటి సమగ్ర సర్వే నిర్వహణపై అధికారులకు నిర్వహించిన అవగాహన, శిక్షణ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో సమగ్ర ఇంటింటి సర్వేను పగడ్బందీగా నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి 150 గృహాలకు ఒక ఎన్యుమరేషన్ బ్లాకుగా పరిగణించాలన్నారు. ప్రతి ఎన్యుమరేషన్ బ్లాకు కు ఒక ఎన్యుమరేటర్ అధికారి బాధ్యుడిగా ఉంటారని, కేటాయించిన ఎన్యుమరేషన్ బ్లాక్ లోని ప్రతి కుటుంబానికి సంబంధించి నిర్దేశించిన అన్ని వివరాలను సేకరించాలని ఆదేశించారు. సేకరించిన అన్ని వివరాలు ఖచ్చితత్వంతో ఉండాలన్నారు. ప్రతి అధికారి సమయానికి తమకు కేటాయించిన ప్రదేశానికి చేరుకొని సర్వేను ప్రారంభించాలన్నారు. సర్వే నిర్వహించిన ప్రతి ఇంటికి సర్వే పూర్తయినట్లుగా తెలిపే స్టిక్కర్ ను అతికించాలన్నారు. సర్వే వివరాల డాటాను ఎటువంటి లోటుపాట్లు లేకుండా నమోదు చేయాలని సూచించారు. సూపర్వైజర్లు ఎన్యుమరేటర్ అధికారి నిర్వహించిన సర్వేలోని 10 శాతం వివరాలను ర్యాండంగా తనిఖీ చేయాలని, సర్వే సమయంలో ఏవైనా ఇబ్బందులు తలెత్తినా పైఅధికారులకు సమాచారం తెలియజేయాలనీ సూచించారు. అనంతరం మాస్టర్ ట్రైనర్లు అధికారులకు శిక్షణను ఇచ్చి సర్వేకు సంబంధించి వివరాల నమోదులో సందేహాలను నివృత్తి చేశారు.ఈ శిక్షణ కార్యక్రమంలో ముఖ్య ప్రణాళిక అధికారి జీవరత్నం, డిపిఓ శ్రీనివాస్, జెడ్పి సీఈఓ గోవింద్, ట్రైనర్లు, ఎంపీడీవోలు, తహసిల్దార్ లు, ఎంపీపీలు, అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## గల్ఫ్ కార్మికుల సమస్యల అధ్యయనానికి కమిటీ

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 30)**

సౌదీ అరేబియాలో మృతి చెందిన కరీంనగర్ జిల్లా చొప్పదండి మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన పులి అంజయ్య కుటుంబానికి మంగళవారం రూ.5 లక్షల గల్ఫ్ ఎక్స్ గ్రేషియా మంజూరి పత్రాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అందజేశారు. చొప్పదండి మానకొం డూరు శాసనసభ్యులు మేడిపల్లి సత్యం డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ గల్ఫ్ మృతుల కుటుంబాలను ఆదుకోవడానికి రూ.5 లక్షల ఎక్స్ గ్రేషియా ఇవ్వడం దేశ చరిత్రలోనే ప్రథమం అని అన్నారు. గల్ఫ్ కార్మికులు, ఎన్నారైలు తమ సమస్యలు విన్నవించుకో వడానికి హైదరాబాద్ ప్రజాభవన్ లో 'ప్రవాసీ ప్రజావాణి' కౌంటర్ ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. గల్ఫ్ కార్మికుల సమస్యలు అధ్యయనం చేసి ప్రభుత్వానికి సూచనలు చేయడానికి త్వరలో అడ్వయిజరీ కమిటీ ఏర్పాటు చేస్తామని మంత్రి చెప్పారు. కాంగ్రేస్ ఎలక్షన్ మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ ప్రకారం 'గల్ఫ్ గ్యారంటీ' ని అమలు చేసిన ముఖ్యమంత్రి ఏ రేవంత్ రెడ్డికి, టీపీసీసీ అధ్యక్షులు బి మహేశ్ కుమార్ గౌడ్ కు, మంత్రివర్గానికి, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, నాయకులు అందరికీ కాంగ్రేస్ ఎన్నారై సెల్ కన్వీనర్ మంద భీంరెడ్డి ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు.





## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచ లెక్చరర్ ఎన్ శ్రీదేవికి డాక్టరేట్.....

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, ప్రజా తీర్పు ప్రతినిధి, సందీప్, అక్టోబర్ 30**

ప్రభుత్వ డిగ్రీ కళాశాల పాల్వంచలో జువాలజీలెక్చరర్ గా పనిచేస్తున్న ఎన్ శ్రీదేవి జె ఎస్ యూనివర్సిటీ ఉత్తరప్రదేశ్ నుండి డాక్టరేట్ పొం దారు. తాను రీసెర్చ్ చేసినటువంటి అంశం "హ్యూమన్ హెల్త్ అండ్ బయోడైవర్సిటీ : ప్రోసెస్ అండ్ ప్రూఫ్ ఆఫ్ ద బెనిఫిట్స్ ఆఫ్ వెరైటీ ఇన్ నేచర్ ఇన్క్లుడింగ్ గ్రీన్ ఏరియాస్ ఫర్ హ్యూమన్ హెల్త్" పైన తన సూపర్వైజర్ డాక్టర్ తరుణ్ యాదవ్ అసోసి యేట్ ప్రొఫెసర్ పర్యవేక్షణలో పీహెచ్డీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ పి పద్మ శ్రీదేవిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ పద్మ మాట్లాడుతూ శ్రీదేవి ఓ పక్క లెక్చరర్ బాధ్యత నిర్వహిస్తూనే గృహిణిగా కుటుంబ బాధ్యతను సైతం నిర్వహిస్తూ డాక్టరేట్ సాధించటం అభినందనీయమని అన్నారు. చదువుపై ఆసక్తి మక్కువ ఉంటే సాధించలేనిది ఏమీ లేదన్న విషయాన్ని శ్రీదేవి మరోసారి నిరూపించారని కొనియాడారు. భవిష్యత్తులో విద్యారంగంలో శ్రీదేవి మరిన్ని విజయాలు సాధించాలని ఆమె ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ జె మాధవి సీనియర్ ఫ్యాకల్టీ మెంబర్స్ డాక్టర్ ఏ వెంకటేశ్వర్లు డాక్టర్ టి. అరుణకుమారి, డి రమేష్ డాక్టర్ వేముల కామేశ్వరరావు, డాక్టర్ స్వరూప రాణి, పారెల్లి శ్రీనివాస్, కోటగిరి రాంబాబు, పొట్ల పువ్వ శ్రీనివాస్ విమల దీపిక బాబ్జి ఖాన్ రమేష్ , కరీమ తదితరులుదిపాల్గొన్నారు.

## పెరగనున్న అధిక ఉష్ణోగ్రత సంబంధిత మరణాలు, వ్యాధులు

న్యూయార్క్ : పర్యావరణ మార్పులు అధిక ఉష్ణోగ్రతలకు దారితీస్తున్నాయని సర్వే పేర్కొంది. ఉష్ణోగ్రతల పెరుగుదలతో మరణాలు, అంటు వ్యాధులు వ్యాప్తి చెందే అవకాశం ఉందని తెలిపింది. అలాగే తీవ్రమైన కరువు, ఆహార భద్రత దిగజాం వచ్చని నిపుణుల కొత్త నివేదిక హెచ్చరించిం ది.అత్యంత వేడి సంవత్సరంగా రికార్డైన 2023లో.. పర్యావరణ సంక్షోభం లేకుండానే సగటున ఓ వ్యక్తి సాధారణం కన్నా 50 రోజుల ప్రమాదకరమైన ఉష్ణోగ్రతను ఎదుర్కొన్నాడు. ప్రపంచ ఆరోగ్య సంస్థతో సహా 122 మంది నిపుణుల కమిటీ బుధవారం లాన్సెట్ నివేదికను విడుదల చేసింది. ఈ ఏడాది వడగాల్పులు, అగ్నిప్రమాదాలు, హరికేన్‌లు, కరువులు, వరదలు తీవ్రమౌతాయని, 2023ని అధిగమించి రికార్డుస్థాయిలో అత్యంత వేడి సంవత్సరంగా వస్తుందని హెచ్చరించారు. ప్రస్తుత విధానాలు, చర్యలు కొనసాగితే.. 2100 నాటికి ప్రపంచాన్ని 2.7 డిగ్రీలు వేడెక్కేలా చేస్తాయని నివేదిక హెచ్చరించింది.

# పట్టభద్రుల సమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తా

## మొదటి ప్రాధాన్యత ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించండి

## ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ నరేందర్ రెడ్డి

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 30)**




రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనను భారీ మెజారిటీతో గెలిపిస్తే పట్ట భద్రుల సమస్య పరిష్కారమే ధ్యేయంగా పనిచేస్తానని,ప్రభుత్వం నుండి వచ్చే వేతనాన్ని నిరుపేద విద్యార్థులకు పట్టభద్రుల అవసరాల కోసం ఒక సంక్షేమ నిధి ఏర్పాటు చేసి వారికి తోడ్పాటు నందిస్తానని పట్టభద్రుల ఎమ్మెల్సీ అభ్యర్థి అల్ఫోర్స్ డాక్టర్ వి నరేందర్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం కరీం నగర్ పట్టణంలో ఓటరు అవగాహన కార్యక్రమంలో భాగంగా పలు పాఠశాలల్లో పర్యటించారు. రానున్న పట్టభద్రుల ఎన్నికల్లో తనకు మద్దతు తెలుపాలని కోరారు. రాష్ట్ర వ్యాప్తంగా డిగ్రీ పీజీ ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలకు ప్రభుత్వం నుండి రావాల్సిన స్కాలర్షిప్ ఫీజు రియంబర్స్మెంట్ బకాయిలను ప్రభుత్వంతో మాట్లాడి విడుదల చేయించేందుకు కృషి చేస్తానని అన్నారు. ప్రైవేటు విద్యాసంస్థలలో పనిచేస్తున్న మినిమం బేసిక్ సాలరీ అమలయ్యే విధంగా కృషి చేస్తానని అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా అవుట్సోర్సింగ్ గెస్ట్ టీచర్లుగా వివిధ పేర్లతో పిలువబడుతున్న పట్టభద్రుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. రానున్న పట్టభద్రుల ఎమ్మెల్సీగా కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేస్తానని మరో వారం రోజుల్లో తన అభ్యర్థిత్వాన్ని కాంగ్రెస్ పార్టీ ప్రకటిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. నవంబర్ 6లోపు ప్రతి ఒక్క పట్టభద్రుడు తమ ఓటు నమోదు చేసుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో గత ఆరు నెలల కాలంగా ఉద్యోగ నియామకాలు వేగంగా జరుగుతున్నయని, ఎలాంటి హడావిడి లేకుండా ఉద్యోగాలు చకచకా భర్తీ అవుతున్నాయని అన్నారు. దీని కోసం నిరుద్యోగులను సన్నద్ధం చేయాడానికి తమ సంస్థ ఆధ్వర్యంలో ప్రత్యేక యాప్ ద్వారా ఉచితంగా కోచింగ్ అందిస్తున్నామని, నిరుద్యోగులు దీనిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. రాబోవు పట్టభద్రుల ఎన్ని కల బరిలో ఉన్న తనకు అన్ని వర్గాల నుండి మంచి స్పందన లభిస్తుందని తెలిపారు. దీని కోసం కరీంనగర్, ఆదిలాబాద్, నిజమాబాద్, మెదక్ ఉమ్మడి జిల్లాలో వేలాదిమంది పట్టభద్రులను కలిసినట్టు తెలిపారు. మరోవైపు ప్రయివేట్ విద్యా సంస్థల్లో చదువుతున్న విద్యార్థులకు స్కాలర్షిప్, రీయింబర్స్ మెంటు లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. తాను గెలిచాక పై సమస్యలన్నింటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తానని చెప్పారు.



## శాస్త్రవేత్త, ఎన్నారై చింతం నరేందర్ ను సన్మానించిన క్రీడాకారులు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 30 )**

ప్రముఖ శాస్త్రవేత్త ఎన్నారై మహా ఏఐ సీఈవో, తిమ్మాపూర్ మండలం మక్తపల్లి వాస్తవ్యులు చింతం నరేందర్ ను బుధవారం తెలంగాణ యువజన సంఘాల సమితి రాష్ట్ర అధ్యక్షులు సొల్లు అజయ్ వర్మ ఆధ్వర్యంలో రేణికుంట క్రికెట్ క్రీడాకారులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా క్రీడాకారులు మండలంలో క్రీడా మైదానం లేక ఇబ్బంది పడుతున్న విషయాన్ని తెలియజేసి, క్రికెట్ క్రీడాకారులకు కిట్స్ అందించాలని చింతం నరేందర్ ను కోరారు . ఎంతోమంది యువకులు నిరుద్యోగ సమస్యతో బాధపడుతున్నారని వారి ఉపాధి కోసం ఏదైనా మార్గం చూపడానికి కృషి చేయాలని నరేందర్ కు విజ్ఞప్తి చేశారు. క్రీడాకారుల విజ్ఞప్తికి చింతం నరేందర్ సానుకూలంగా స్పందించి సమస్యల పరిష్కారం కోసం తన వంతు కృషి చేస్తానని, అవసరమైన సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బోయిని హరీష్, గంట రమేష్, శ్రీను, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## నాగ సాధు అఘోరి అరెస్ట్....

**సిద్దిపేట ప్రజా తీర్పు ప్రతినిధి....ఎర్రోజు విష్ణు చారి..**

బ్రహ్మ విష్ణు మహేశ్వర, అనే పేరుతో ఒక లేడీ అగోరి తెలంగాణలో హల్ చల్ చేసిన విషయం మీ అందరికీ తెలిసిందే,, మన తెలంగాణ పోలీసులు కేదారనాథ్ వెళ్లి, ఈ లేడీ అగోరి అలియాస్ శ్రీనివాస్ గురించి కొన్ని నిజాలు తెలుసుకున్నారు, తెలంగాణ పోలీసులు ఈ లేడీ అగోరి గురువైనటువంటి విశ్వనాథ శాస్త్రి ని కలిసినట్లు తెలుస్తోంది, అతను చెప్పిన ఆధారాలను దృష్టిలో పెట్టుకొని ఆ లేడీ అగోరిపైన నిఘా ఏర్పాటు చేశారు,, బుధవారం సాయంత్రం సుమారు 6:30 సమయంలో,, బ్లాక్ ఆఫీస్ చౌరస్తా నుండి ముందస్తు ప్రణాళిక ప్రకారం మూడవ పట్టణ పోలీస్ స్టేషన్ తీసుకొచ్చి అరెస్ట్ చేసే సందర్భంలో ఆ లేడీ అగోరి తప్పించుకోవడానికి కూడా ప్రయత్నం చేసినట్లు తెలుస్తోంది... అగోరి తప్పించుకోవడానికి చేసినటువంటి ప్రయత్నాన్ని పోలీసులు భగ్నం చేశారు, అయినప్పటికీ తప్పించుకొని కొమరవెల్లి చేరుకున్నట్లు సమాచారం,,, కొమురవెల్లి పోలీస్ స్టేషన్ కాకుండా రహస్య ప్రదేశాలకు తరలించినట్లు తెలుస్తుంది అగోరి గురువైనటువంటి విశ్వనాథ శాస్త్రి చెప్పిన కొన్ని ఆధారాలను, దృష్టిలో పెట్టుకొని పోలీసులు అగోరిని విచారించే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది.



## ప్రజలందరికి దీపావళి పర్వదిన శుభాకాంక్షలు

### కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావు

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 30)**

ఇంటింటా దీపాలు వెలిగించుకొని సంతోషంగా జరుపుకునే వెలుగుల పండుగ దీపావళి అని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జి వెలిచాల రాజేందర్ రావు పేర్కొన్నారు. గురువారం దీపావళి పర్వదినాన్ని పురస్కరించుకొని ప్రజలకు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఆనంద దీపావళి ప్రజల జీవితాల్లో కొత్త వెలుగులు నింపాలని ఆయన ఆకాంక్షించారు. హిందూ సంస్కృతిలో దీపావళి విజయానికి ప్రతీకగా ఆనందోత్సవాల మధ్య జరుపుకుంటామని, మన జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతుందని పేర్కొన్నారు. సంకల్పం, చైతన్యంతో ముందుకు సాగేందుకు దీపావళి పండుగ స్ఫూర్తినిస్తుందని తెలిపారు. బాణసంచా కాల్చేటప్పుడు ప్రజలంతా తగిన జాగ్రత్తలు పాటించాలని వెలిచాల రాజేందర్ రావు సూచించారు. హిందువులు జరుపుకునే పండుగల్లో అతి ముఖ్యమైన పండుగ దీపావళి అని పేర్కొన్నారు. చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా దీపావళిని ప్రజలంతా ఆనంద ఉత్సవాల మధ్య జరుపుకోవాలని రాజేందర్ రావు ఆకాంక్షించారు. దీపావళి పండుగ ప్రజలందరి ఇండ్లలో కొంగోత్త వెలుగులు నింపాలని రాజేందర్ రావు పేర్కొన్నారు.

## ఢిల్లీలో పడిపోయిన వాయుకాలుష్యం

న్యూఢిల్లీ : ఢిల్లీలో గాలి నాణ్యత పడిపోయింది. బుధవారం ఉదయం 7 గంటల ప్రాంతంలో ఎక్యూఐ 300 పైనే నమోదైనట్లు కాలుష్య నియంత్రణ మండలి తెలిపింది. ఇక ఢిల్లీలోని కొన్ని ప్రాంతాల్లో ఆనంద్ విహార్లో 351, బవానాలో 319, అశోక్ విహార్ ప్రాంతంలో 351, వాజీపూర్లో 327గా ఎక్యూఐ నమోదైంది. అయా నగర్లో 290 వద్ద ఎక్యూఐ నమోదైంది. గాలి నాణ్యతలు పడిపోవడంతో ఢిల్లీవాసులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.

# బ్యాంకు గ్యారెంటీ ఇవ్వలేమంటున్న రైస్‌మిల్లర్ల యజమానులు

ప్రభుత్వం ఇటీవల జారీ చేసిన ఉత్తర్వుల ప్రకారం బ్యాంకు గ్యారేంటీ సమర్పించే ఆర్థిక స్తోమత తమకు లేదని రా రైస్‌మిల్లుల యజమానులు సిరిసిల్ల కలెక్టర్ గారికి వినతిపత్రం అందజేయనున్నట్లు ఓ ప్రకటనలో తెలిపారు. "బ్యాంక్ గ్యారెంటీ" ఇచ్చే ఆర్థిక స్థోమత లేనందున రైస్ మిల్లర్లమందరం 2024-25 CMR ధాన్యం దిగుమతిలో పాలుపంచుకోవడం లేదని తెలుపుట గురించి పై విషయమును పురస్కరించి తమరికి మనవి చేయునది ఏమనగా ప్రభుత్వం CMR విధానంపై GOMs no Dt% 29-10-2024 ద్వారా "బ్యాంక్ గ్యారెంటీ" విధానం తీసుకువస్తూ ఉత్తర్వులు జారీ చేసింది. ఇన్ని సంవత్సరాలు ఎన్నో కష్ట నష్టాలు భరించి CMRలో పాలుపంచుకుని ప్రభుత్వానికి సహకరించడం జరిగింది. కానీ ఇప్పటికే మా రా రైస్ మిల్లుల నిర్మాణ సమయంలో మిల్లుల స్థలాలతో పాటు మా స్వంత ఇల్లులు మరియు ఆస్తులు కుదువ పెట్టి బ్యాంక్ లోన్లు తీసుకుని వాటిని తీర్చలేక సతమతమవుతున్నాము. ప్రభుత్వం పేర్కొన్న విధంగా మాకు "బ్యాంక్ గ్యారెంటీ" ఇచ్చేంతా ఆర్థిక స్థోమత లేదు. ఇప్పటికే ఔటర్న్ రాకపోవడమే కాకుండా నూక డ్యామేజ్ శాతం అధికంగా రావడంతో నష్టాలపాల వుతున్నాము. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా జనవరి 2025 నుండి తెలంగాణ ప్రజలకు సన్న బియ్యం అందిస్తామని ప్రకటించి వాటిని పండించిన రైతులకు 500/- బోనస్ అందిస్తామని పేర్కొంది. కానీ సన్న ధాన్యం మిల్లింగ్ చేస్తే 67 కేజీల బియ్యం ఔటర్న్ రాదని తగ్గించాలని కోరడమే కాకుండా మాకు ఎన్నో ఏండ్లుగా రావలసిన డ్రైయేజ్, మిల్లింగ్ ఛార్జీలు చెల్లించి మమ్ములను ఆదుకోవాలని ప్రభుత్వానికి విన్నవించినా కూడా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. మా మిల్లులకు సంబంధించిన పాత 2023-24 బకాయిలు కూడా సాధ్యమైనత త్వరగా తీర్చగలము. కావున తమరు దయతలంచి రా రైస్ మిల్లర్లమైన మాకు "బ్యాంక్ గ్యారెంటీ" సమర్పించే ఆర్థిక స్థోమత లేనందున 2024-25 CMR ధాన్యం దిగుమతిలో పాలుపంచుకోవడం ఇబ్బందికరంగా మారినందున మాకు విముక్తి కల్పించగలరని సవినయంగా మనవి చేయుచున్నాము. ఈకార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు పబ్బ నాగరాజు సెక్రెటరీ రాజిరెడ్డి ట్రెజరర్ చేపూరి శ్రీనివాస్ గౌరవాధ్యక్షులు గరి పెల్లి ప్రభాకర్ ఉపాధ్యక్షులు వంశీధర్ రావు సత్యం రావునగనూరి శ్రీకాంత్ ఉప్పల కృష్ణమూర్తి పుల్లూరి శ్రీనివాస్ బంధం వెంకన్న చేపూరి అంజన్న బండ సతీష్ పాల్గొన్నారు.



# 10 కోట్ల మంది సభ్యులున్న ఏకైక పార్టీ బిజెపి

## ప్రపంచంలోనే అతి పెద్ద పార్టీ బిజెపి

### బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్

**( వకుళాభరణం భానుప్రకాష్ ప్రజాతీర్పు బ్యూరో కరీంనగర్ అక్టోబర్ 30)**

10 కోట్ల మంది పార్టీ సభ్యులు కలిగి, ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా భారతీయ జనతా పార్టీ నేడు అవతరించిందని, ఇదంతా పార్టీ క్యాడర్ శ్రమతోనే సాధ్యమైందని బిజెపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దుగ్యాల ప్రదీప్ కుమార్ అన్నారు. బిజెపి కరీంనగర్ జిల్లా శాఖ ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం క్రియా శీల సభ్యత్వ కార్యాశాల ప్రోగ్రాం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ అతి తక్కువ సమయంలో రాష్ట్రవ్యాప్తంగా మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాంను పార్టీ నాయకులు కార్యకర్తలు సక్సెస్ చేయడానికి ఎంతో కృషి చేశారన్నారు. ముఖ్యంగా ఆఫ్ లైన్ ఆన్ లైన్ ద్వారా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని, ఈ విషయాన్ని ప్రతి ఒక్కరు గ్రహించాలన్నారు. పార్టీలో క్రియాశీలక సభ్యుడిగా అర్హత సాధించడానికి 100 మంది నూతన సభ్యులను కచ్చితంగా చేర్పించినప్పుడే ప్రతి ఒక్కరికి ఆక్టివ్ మెంబర్ ఎలిజిబులిటీ వస్తుందన్నారు. అందుకోసమే క్రియాశీలక సభ్యత్వ నమోదు కోసం పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రతి ఒక్కరూ కృషి చేసి, తగిన అర్హత సాధించుకోవాలన్నారు. క్రియాశీలక సభ్యత్వానికి అవసరమైన సంఖ్య కంటే అత్యధికంగా 500కు పైగా నూతన సభ్యత్వాలు చేయించిన పలువురు నాయకులు కార్యకర్తలను బిజెపి జిల్లా శాఖ ఈ సందర్భంగా అభినందించి , సన్మానించింది. అలాగే మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాంను సక్సెస్ ఫుల్ గా కంప్లీట్ చేసిన పలు మండల శాఖలను అభినందించారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి, మాజీ శాసన సభ్యురాలు బొడిగే శోభ, జిల్లా మాజీ అధ్యక్షులు బాస సత్యనారాయణ రావు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీనివాస్ గౌడ్ , మెంబర్షిప్ డ్రైవ్ ప్రోగ్రాం కన్వీనర్ మాడ వెంకట్ రెడ్డి, పార్లమెంట్ కన్వీనర్ బోయిన్పల్లి ప్రవీణ్ రావు లతోపాటు రాష్ట్ర ,జిల్లా బాధ్యులు, అసెంబ్లీ కన్వీనర్లు, వివిధ మండలాల అధ్యక్షులు , మెంబర్షిప్ డ్రైవ్ ఇన్చార్జులు , మోర్చా బాధ్యులు , కార్పొరేటర్లు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.





## మరో రూ.3 వేల కోట్ల అప్పునకు ఇండెంట్

న్యూఢిల్లీ : రాష్ట్రంలో టిడిపి కూటమి ప్రభుత్వం సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. అధికారంలోకి వచ్చిన ఐదు నెలల్లోనే ఏకంగా ఎనిమిది సార్లు రూ.23 వేల కోట్ల అప్పుకు రాష్ట్ర ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. అందులో భాగంగానే తాజాగా ఈ నెల 29న రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) నిర్వహించిన ఆక్షన్ (వేలం)లో రూ.3 వేల కోట్ల అప్పుకు ప్రభుత్వం ఇండెంట్ పెట్టింది. రాష్ట్ర ప్రభుత్వం నిధులను సమకూర్చే ప్రక్రియలో భాగంగా అప్పు కోసం ఆస్తులను ఇండెంట్ పెడుతుంది. అందులో భాగంగా ప్రభుత్వానికి చెందిన సెక్యూరిటీ బాండ్లను కూటమి ప్రభుత్వం వేలానికి పెట్టింది. ఇప్పటి వరకు ఆరుసార్లు రూ.20 వేల కోట్ల అప్పునకు సెక్యూరిటీ బాండ్లను వేలానికి పెట్టింది. తాజాగా ఈనెల 29న నిర్వహించి సెక్యూరిటీస్ వేలంలో మరో రూ.3 వేల కోట్ల అప్పుకు ఇండెంట్ పెట్టింది. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్‌బిఐ) కోర్ బ్యాంకింగ్ సొల్యూషన్ (ఇ-కుబేర్) వేలం వేసింది. కాంపిటేటివ్, నాన్ కాంపిటేటివ్ బిడ్స్ రూపంలో ఆర్‌బిఐ వాటిని విక్రయించింది.

## ట్రుడోకు గట్టి ఎదురుదెబ్బ



ఒట్టావా : కెనడా పార్లమెంటు ఎన్నికలకు సమయం సమీపిస్తున్న నేపథ్యంలో ప్రధానమంత్రి జస్టిన్ ట్రూడోకు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. సంకీర్ణ ప్రభుత్వంలోని భాగస్వామ్యపక్షం నుంచి ట్రూడోకు వ్యతిరేకత ఎదురైంది. తాజాగా క్యూబెక్ పార్టీ ప్రతిపక్షంతో జట్టుకట్టింది. ఈ మేరకు స్థానిక మీడియా కథనాలు వెలువరించింది. వృద్ధుల భద్రత కోసం తాము చేసిన సూచనలను ప్రభుత్వం పెడచెవిన పెట్టిందని క్యూబెక్ పార్టీ ఆరోపిస్తోంది. దీంతో ప్రభుత్వానికి తమ మద్దతును ఉపసంహరించుకుం టున్నామని ప్రకటించింది. ప్రజల సంక్షేమం కోసమే ప్రతిపక్షంతో కలిసి పనిచేస్తామని తెలిపింది. 'వద్ధుల భద్రత కోసం వారికి చెల్లింపులను పెంచా లనే డిమాండ్‌ను ట్రూడో ప్రభుత్వానికి ప్రతిపాదించాం. దానికి గడువు కూడా విధించాం. కానీ, దాన్ని నెరవేర్చడంలో విఫలమైంది' అని క్యూబెక్ పార్టీ నేత ఒకరు పేర్కొన్నారు. కెనడా పార్లమెంట్‌లో 338 స్థానాలు ఉండగా.. ట్రూడో లిబరల్ పార్టీకి 153 మంది సభ్యులు ఉన్నారు. ప్రధాని మిత్రపక్షాల మద్దతుతో ఇన్నాళ్లు ప్రభుత్వాన్ని నెట్టుకొచ్చారు. అయితే.. ఆయన తీరుపై స్వపక్షంలోనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ట్రూడో రాజీనామా చేయాలంటూ 24 మంది లిబరల్ సభ్యులు డిమాండ్ చేసిన సంగతి తెలిసిందే.



# బ్యాంకింగ్, ఫార్మా షేర్లలో ఒత్తిడి

## సెన్సెక్స్ 427 పాయింట్ల పతనం

ముంబయి : దేశీయ స్టాక్ మార్కెట్లలో ఒత్తిడి కొనసాగుతోంది. బ్యాంకింగ్, ఫార్మా రంగాల్లో అమ్మకాల వెల్లువతో బుధవారం నష్టాలను చవి చూశాయి. సెన్సెక్స్ 80వేల దిగువకు పడిపోయింది. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూలతలకు తోడు దేశీయంగా ఎలాంటి సానుకూలతలు కానరాకపోవడంతో రోజంతా ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. ఈ నేపథ్యంలో సెన్సెక్స్ 426.85 పాయింట్లు పతనమై 79,942.18కు పడిపోయింది. ఎన్ఎస్ఇ నిఫ్టీ 126 పాయింట్లు పతనమై 24,341 వద్ద ముగిసింది. ఉదయం నష్టాల్లో మొదలైన సూచీలు.. ఏ దశలోనూ కోలుకోలేదు. దాదాపు 2,787 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 978 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డిఎఫ్‌సి లైఫ్, ట్రెంట్, ఎస్‌బిఐ లైఫ్ ఇన్సూరెన్స్ సూచీలు అధికంగా నష్టపోయిన వాటిలో ఉన్నాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, హీరో మోటోకార్ప్, బ్రిటానియా ఇండిస్ట్రీస్, మారుతీ సుజుకీ లాభపడ్డాయి. ఎఫ్ఎంసిజి, క్యాపిటల్ గూడ్స్, మీడియా రంగాలు వరుసగా 0.5 నుంచి 2 శాతం పెరిగాయి. బ్యాంక్, ఫార్మా, ఐటీ ఒకశాతం వరకు పతనమయ్యాయి. బిఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ యథాతథంగా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం పెరిగింది.



# 80 వేల దిగువకు సెన్సెక్స్


## 400 పాయింట్లకు పడిపోయిన సూచీ

ముంబై : దేశీయ స్టాక్ మార్కెట్లు అమ్మకాల ఒత్తిడిని ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లో బేరిష్ ట్రెండ్ కొనసాగుతుండటంతో మదుపరుల్లో ఆందోళన నెలకొన్నది. దీంతో అమ్మకాలకు మొగ్గుచూపడంతో సెన్సెక్స్ 80 వేల పాయింట్ల దిగువకు పడిపోయింది. కార్పొరేట్ల నిరుత్సాహక ఫలితాలు, విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులను తరలించుకుపోవడం మార్కెట్లో సెంటిమెంట్‌ను నిరుత్సాహపరిచింది. 80,435 పాయింట్ల గరిష్ఠ స్థాయిని తాకిన 30 షేర్ల ఇండెక్స్ సూచీ సెన్సెక్స్ చివరకు 426.85 పాయింట్ల నష్టంతో 79,942.18 వద్ద ముగిసింది. అటు మరో సూచీ నిఫ్టీ సైతం 126 పాయింట్లు కోల్పోయి 24,340.85 వద్ద నిలిచింది. ఇన్ఫోసిస్ షేరు 2 శాతానికి పైగా నష్టపోయి టాప్ లూజర్‌గా నిలిచింది. దీంతోపాటు హెచ్‌సీఎల్ టెక్, ఐసీఐసీఐ బ్యాంక్, కొటక్ బ్యాంక్, మహీంద్రా, ఎస్బీఐ, యాక్సిస్ బ్యాంక్, సన్‌ఫార్మా, ఎన్‌టీపీసీ, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, టెక్ మహీంద్రా, టాటా మోటర్స్, భారతీ ఎయిర్‌టెల్‌లు నష్టపోయాయి. మారుతి షేరు 2 శాతం లాభపడి టాప్ గెయినర్‌గా నిలిచింది. ఇండస్‌ఇండ్ బ్యాంక్, అదానీ పోర్ట్స్, ఎల్‌అండ్‌టీ, అల్ట్రాటెక్, టైటాన్, ఐటీసీ, నెస్లె, రిలయన్స్, హెచ్‌యూఎల్, టీసీఎస్, ఏషియన్ పెయింట్స్‌లు లాభాల్లో ముగిశాయి.

# భారీగా పెరిగిన రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు..

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బంగారం నిల్వలు భారీగా పెరిగాయి. మార్చి నుంచి సెప్టెంబర్ మధ్య బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషల్ సెటిల్‌మెంట్స్ నుంచి 102 టన్నుల బంగారాన్ని బదిలీ చేసుకుంది. దీంతో ఆర్‌బీఐ బంగారం నిల్వలు 855 మెట్రిక్ టన్నులకు చేరాయి. ఈ విషయాన్ని ఆర్‌బీఐ హాఫ్ ఇయర్ నివేదిక వెల్లడించింది. ఇందులో స్వదేశంలో 510.5 టన్నులు, బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ వద్ద 324 మెట్రిక్ టన్నుల నిల్వ ఉన్నది. ఇక మరో 20.26 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో ఆర్‌బీఐ వద్ద ఉందని నివేదిక పేర్కొంది. మొత్తం విదేశీ మారక నిల్వలలో బంగారం వాటా మార్చి 2024 చివరి నాటికి 8.15 శాతం నుంచి సెప్టెంబర్ 2024 చివరి నాటికి దాదాపు 9.32 శాతానికి పెరిగింది. మార్చి 2024 నాటికి ఆర్‌బీఐ వద్ద 822.10 టన్నుల బంగారం ఉన్నది. ఇందులో దేశీయంగా 408.31 టన్నులు, 387.26 టన్నులు బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్, బ్యాంక్ ఫర్ ఇంటర్నేషనల్ సెటిల్‌మెంట్స్ ఉన్నది. 26.53 టన్నుల బంగారం డిపాజిట్ల రూపంలో ఉంది. ఈ సంవత్సరం ప్రారంభంలో బ్యాంక్ ఆఫ్ ఇంగ్లండ్ నుంచి ఆర్‌బీఐ వంద టన్నుల బంగారాన్ని భారత్‌కు దిగుమతి చేసుకున్నది. గత ఆర్థిక సంవత్సరంలో ఆర్బీఐ వద్ద 822.10 టన్నుల గోల్డ్ నిల్వలు ఉన్నాయి. పెరుగుతున్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తత కారణంగా ఆర్బీఐ విదేశాల్లో ఉంచిన బంగారం నిల్వలను భారత్‌కు దిగుమతి చేసుకుంటున్నది. దాంతో బంగారం సేఫ్‌గా ఉంటుందని అంచనా వేస్తున్నారు. సెప్టెంబర్ 2022 నుంచి భారత్ ఇప్పటి వరకు 214 టన్నుల బంగారాన్ని ఆర్‌బీఐ భారత్‌కు తరలించింది.

# రూ.5 లక్షల వరకూ హెల్త్ ఇన్సూరెన్స్ ప్రీమియంపై జీఎస్టీ రద్దు.. జీఎస్టీ జీఓఎం సిఫారసు..!



టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీలు, సీనియర్ సిటిజన్లకు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీ ప్రీమియంలపై జీఎస్టీ పూర్తిగా రద్దు చేయాలని బీహార్ డిప్యూటీ సీఎం సామ్రాట్ చౌదరి అధ్యక్షతన జరిగిన జీఎస్టీ మంత్రుల బృందం (జీఓఎం) సమావేశం ప్రతిపాదించింది. ప్రస్తుతం రూ.5 లక్షల వరకూ ఆరోగ్య బీమా పథకాలపై అందరికీ జీఎస్టీ రద్దు చేయాలని పేర్కొంది. అయితే రూ5. లక్షలు దాటిన ఆరోగ్య బీమా పాలసీలపై 18 శాతం జీఎస్టీ కొనసాగుతుంది. వచ్చేనెలలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ అధ్యక్షతన జరిగే జీఎస్టీ కౌన్సిల్ సమావేశంలో హెల్త్ బీమా పాలసీలు, టర్మ్ జీవిత బీమా పాలసీల ప్రీమియం చెల్లింపులపై జీఎస్టీ తగ్గింపు, మినహాయింపు విషయమై తుది నిర్ణయం తీసుకోనున్నది. ఇక కొన్ని వస్తువులపై జీఎస్టీ వసూళ్లను క్రమబద్ధీకరించాలని ప్రతిపాదించింది. తాగునీరు, సైకిళ్లు, ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లు, లగ్జరీ రిస్ట్ వాచీలు, బూట్లపై తగ్గించాలని సూచించింది. 20 లీటర్ల ప్యాకేజ్డ్ డ్రింక్ వాటర్ మీద జీఎస్టీ 18 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం కోరింది. జీఎస్టీ జీఓఎం సిఫారసులను జీఎస్టీ కౌన్సిల్ ఆమోదిస్తే సైకిళ్లపై 12 నుంచి ఐదు శాతానికి జీఎస్టీ తగ్గి రూ.10 వేల లోపు ధరకు దిగి వస్తాయి. ఎక్సర్‌సైజ్ నోట్ బుక్‌లపై జీఎస్టీ 12 నుంచి ఐదు శాతానికి తగ్గించాలని జీఓఎం ప్రతిపాదించింది. ఇక రూ.25 వేల పై చిలుకు ధర గల లగ్జరీ రిస్ట్ వాచీలపై జీఎస్టీ 18 నుంచి 28 శాతానికి పెంచాలని సూచించింది. రూ.15 వేల పై చిలుకు విలాసవంతమైన బూట్లపై జీఎస్టీని 18 నుంచి 28 శాతానికి పెంచాలని పేర్కొంది.



# వంట నూనెల మంట

## నెల రోజుల్లోనే భారీగా పెరిగిన ధరలు

## పండుగల వేళ సామాన్యులపై భారం

పండుగ రోజుల్లో వంట నూనెల ధరలు అమాంతం పెరుగుతున్నాయి. నెల రోజుల వ్యవధిలోనే పామాయిల్ ధర 37%, ఆవనూనె 29%, సోయాబీన్, సన్‌ఫ్లవర్ ఆయిల్ రేట్లు 23% చొప్పున, పల్లి నూనె ధర 2% మేర పెరిగాయి. గత నెలలో రూ.100 పలికిన లీటర్ పామాయిల్ ధర ఇప్పుడు రూ.137కి చేరగా.. సోయాబీన్ నూనె ధర రూ.120 నుంచి రూ.148కి, సన్‌ఫ్లవర్ ఆయిల్ ధర రూ.120 నుంచి రూ.149కి, ఆవనూనె ధర రూ.140 నుంచి రూ.181కి, వేరుశనగ నూనె ధర రూ.180 నుంచి రూ.184కి పెరిగింది. దీంతో సామాన్య ప్రజలతోపాటు రెస్టారెంట్లు, హొటళ్లు, స్వీట్ షాపుల యజమానులు, చిరుతిళ్ల వ్యాపారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దేశీయంగా నూనె గింజల సాగు పెద్దగా లేకపోవడంతోపాటు దిగుమతి సుంకాలను కేంద్ర ప్రభుత్వం భారీగా పెంచడం, ద్రవ్యోల్బణం అధికమవడమే ఇందుకు కారణమని వ్యాపారులు పేర్కొంటున్నారు. గత నెలలో రిటైల్ ద్రవ్యోల్బణం 5.5 శాతానికి ఎగబాకి 9 నెలల గరిష్ఠ స్థాయికి చేరింది. దీంతో వంట నూనెల ధరలతోపాటు కూరగాయలు, ఆహార పదార్థాల ధరలు కూడా పెరిగాయి.

**దిగుమతి సుంకాలు భారీగా పెంపు**

కేంద్ర ప్రభుత్వం గత నెలలో ముడి పామాయిల్, సోయాబీన్ ఆయిల్, సన్‌ఫ్లవర్ ఆయిల్‌పై దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుంచి 27.5 శాతానికి, శుద్ధి చేసిన వంట నూనెలపై 13.7 శాతం నుంచి 35.7 శాతానికి పెంచింది. ప్రపంచవ్యాప్తంగా వాటి ధరలు వరుసగా 10.6%, 16.8%, 12.3% మేరకు పెరగడమే ఇందుకు కారణమని అధికారులు తెలిపారు.



# పడకేసిన కీలక రంగాలు


## సెప్టెంబర్‌లో 2 శాతానికి పరిమితమైన వృద్ధి

న్యూఢిల్లీ :కీలక రంగాల్లో నిస్తేజం కొనసాగుతున్నది. గత నెలకుగాను ఎనిమిది కీలక రంగాల్లో వృద్ధి 2 శాతానికి పరిమితమైంది. క్రితం ఏడాది ఇదే నెలలో నమోదైన 9.5 శాతం వృద్ధితో పోలిస్తే భారీగా తగ్గిందని కేంద్ర ప్రభుత్వం తాజాగా విడుదల చేసిన నివేదికలో వెల్లడించింది. ఆగస్టులో మైనస్ 1.6 శాతం నమోదైన వృద్ధి ఆ మరుసటి నెలలో పుంజుకోవడం విశేషం. క్రూడాయిల్, సహజ వాయువు, విద్యుత్ రంగాల్లో ప్రతికూల వృద్ధి నమోదు కావడం వల్లనే కీలక రంగాల్లో నిస్తేజం నెలకొన్నదని తెలిపింది. అలాగే బొగ్గు, ఎరువులు, స్టీల్ రంగాలు తిరిగి కోలుకోవడం వల్లనే ఈ మాత్రమైన వృద్ధిని సాధించాయి. సిమెంట్ రంగం 7.1 శాతం, రిఫైనరీ 5.8 శాతం వృద్ధిని సాధించాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ నుంచి సెప్టెంబర్ మధ్యకాలంలో కీలక రంగాల్లో వృద్ధి 4.2 శాతంగా ఉన్నది. మొత్తం పారిశ్రామిక వృద్ధిరేటులో 40 శాతం వాటా కలిగిన కీలక రంగాలు నిస్తేజం నెలకొనడంతో దేశీయ తయారీ రంగంపై ప్రతికూల ప్రభావం చూపనున్నది. దేశవ్యాప్తంగా అత్యధికంగా వర్షాలు కురియడంతో గనులు, విద్యుత్ ఉత్పత్తిలో అంతరాయం ఏర్పడటంతో మొత్తం కీలక రంగాలపై ప్రతికూల ప్రభావం చూపిందని ఇక్రా చీఫ్ ఆర్థికవేత్త అదితి నాయర్ తెలిపారు. మరోవైపు, సిమెంట్ ఉత్పత్తి ఆరు నెలల గరిష్ఠ స్థాయిని తాకింది.



# బ్యాంకింగ్, ఐటీ షేర్ల అమ్మకాలు.. నష్టాల్లో ముగిసిన స్టాక్ మార్కెట్లు..

దేశీయ స్టాక్ మార్కెట్లు బుధవారం నష్టాలను మూటగట్టుకున్నాయి. బ్యాంకింగ్ షేర్ల అమ్మకాలతో మార్కెట్లు ఒడిదుడుకులను ఎదుర్కొన్నాయి. అంతర్జాతీయ మార్కెట్లలోని ప్రతికూల పవనాలతో ఈక్విటీ మార్కెట్లు బుధవారం నష్టాల్లో మొదలయ్యాయి. ఆ తర్వాత ఏ దశలోనూ మార్కెట్లు కోలుకోలేదు. చివరి సెషన్‌లో మార్కెట్లు మరింత నష్టాల్లోకి జారుకున్నాయి. ఉదయం సెన్సెక్స్ 80,237.85 పాయింట్ల వద్ద నష్టాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 80,435.61 పాయింట్ల గరిష్ఠాన్ని తాకిన సెన్సెక్స్.. అత్యల్పంగా 79,821.99 పాయింట్లకు పతనమైంది. చివరకు 426.85 పాయింట్లు పతనమై.. 79,942.18 వద్ద స్థిరపడింది. నిఫ్టీ సైతం 126 పాయింట్లు పతనమై.. 24,340.80 వద్ద ముగిసింది. దాదాపు 2,787 షేర్లు లాభాల్లో కొనసాగగా.. 978 షేర్లు పతనమయ్యాయి. నిఫ్టీలో సిప్లా, శ్రీరామ్ ఫైనాన్స్, హెచ్‌డీఎఫ్‌సీ లైఫ్, ట్రెంట్, ఎస్‌బీఐ లైఫ్ ఇన్సూరెన్స్ టాప్ లూజర్‌గా నిలిచాయి. అదానీ ఎంటర్‌ప్రైజెస్, టాటా కన్స్యూమర్, హీరో మోటోకార్ప్, బ్రిటానియా ఇండస్ట్రీస్, మారుతీ సుజుకీ లాభపడ్డాయి. సెక్టోరల్‌లో ఎఫ్ఎంసీజీ, క్యాపిటల్ గూడ్స్, మీడియా 0.5 నుంచి 2శాతం పెరిగాయి. బ్యాంక్, ఫార్మా, ఐటీ ఒకశాతం వరకు పతనమయ్యాయి. బీఎస్ఈ మిడ్‌క్యాప్ ఇండెక్స్ ఫ్లాట్‌గా ముగియగా, స్మాల్‌క్యాప్ ఇండెక్స్ 1.5 శాతం వృద్ధిని నమోదు చేసింది. ఇదిలా ఉండగా.. దీపావళి రోజున ఎన్ఈసీ, బీఎస్ఈలతో పాటు కమోడిటీ ఎక్స్ఛేంజ్ ఎంసీఎక్స్‌లో నవంబర్ ఒకటో తేదీన ముహరత్ ట్రేడింగ్ జరుగనున్నది. ముహురత్ ట్రేడింగ్ అనేది భారతీయ స్టాక్ మార్కెట్లలో దీపావళి రోజున నిర్వహించడం ఆనవాయితీగా వస్తున్నది. దాదాపు గంట పాటు స్పెషల్ ట్రేడింగ్ కొనసాగుతున్నది. శుభ సమయంలో జరిగే ఈ ప్రత్యేక సెషన్‌లో పెట్టుబడిదారులు, వ్యాపారులు కొనుగోళ్లు చేస్తుంటారు. ఈ సమయంలో కొత్త ఆర్థిక సంవత్సరం ప్రారంభంలో స్టాక్స్, కమోడిటీలను కొనుగోలు చేస్తుంటారు



# మీ కిడ్నీలు సరిగ్గా పనిచేయాలంటే మీరు తీసుకునే ఆహారంలో ఇవి కచ్చితంగా ఉండాలి..!

మన దేహంలోని అతి ముఖ్యమైన అవయవాల్లో కిడ్నీలు కూడా ఒక భాగం. శరీరంలోని మలినాలను తొలగించి శుభ్రంగా ఉంచడంలో కిడ్నీలు కీలకపాత్ర పోషిస్తాయి. మన శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే ఎప్పటికప్పుడు మలినాలు తొలగిపోవాలి. మలినాలు తొలగిపోవాలంటే కిడ్నీల పనితీరు బాగుండాలి. లేదంటే శరీరం మొత్తం అస్తవ్యస్తం అవుతుంది. మరి కడ్నీలు సమర్థంగా పనిచేయాలంటే కొన్ని రకాల ఆహార పదార్థాలను మీ డైట్‌లో కచ్చితంగా చేర్చుకోవాల్సిందే. మరి అవేంటో తెలుసుకుందాం..

**1. వెల్లుల్లి**

వెల్లుల్లిని మూత్రపిండాల రక్షణకు మంచి ఆహారంగా చెప్పవచ్చు. వెల్లుల్లిలో యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ క్లాటింగ్ కణాలు ఉండటంవల్ల చెడు కొలెస్ట్రాల్ లెవల్స్‌ను తగ్గిస్తుంది.

**2. మొలకెత్తిన విత్తనాలు**

శనగలు, పెసర్లు లాంటి ధాన్యాలను తరచూ మొలకెత్తించి తినడంవల్ల మూత్రపిండాలు ఆరోగ్యంగా ఉంటాయి. వీటిలోని ఫైబర్ శరీరంలోని మలినాలను తనతో కలుపుకుని విసర్జితమవుతుంది. అందువల్ల మూత్రపిండాలు శుభ్రపడి కిడ్నీల్లో రాళ్ల సమస్య రాకుండా ఉంటుంది.

**3. క్యాబేజీ**


క్యాబేజీ మూత్రపిండాల పనితీరును మెరుగుపర్చడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది. సాధారణంగా క్యాబేజీని కిడ్నీల డ్యామేజ్‌ను అరికట్టే సహజ ఔషధంగా వినియోగిస్తారు.


**4. ఉల్లిపాయ**

ఉల్లిపాయలు కిడ్నీల్లో రాళ్లను తొలగించడానికి తోడ్పడుతాయి. అంతేగాక మూత్రపిండాలను నిర్విషీకరణ చేయడంలో కూడా ముఖ్యపాత్ర పోషిస్తాయి.

**5. బెర్రీస్**

బెర్రీస్ వివిధ రంగుల్లో లభ్యమవుతాయి. వాటిలో బ్లాక్‌బెర్రీ మినహా మిగతా అన్ని రకాల బెర్రీలు కిడ్నీలకు మేలు చేసేవే. స్ట్రాబెర్రీ, క్రాన్ బెర్రీస్, బ్లూబెర్రీస్ అన్నింటిలోనూ న్యూట్రియంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరి క్వాలిటీస్ సమృద్ధిగా ఉంటాయి. అందుకే అవి వ్యాధి నిరోధకతను పెంచి బ్లాడర్ ఫంక్షన్స్ సక్రమంగా ఉండేందుకు దోహదపడుతాయి.







# దీపావళి పండుగ నాడు ఈ మూడు వస్తువులు కొంటే అన్నీ శుభాలేనట..!

మన దేశ సంస్కృతిలో దీపావళి పండుగకు విశేష ప్రాధాన్యం ఉంది. ఈ పండుగను కాంతి, ఆనందం, శ్రేయస్సు చిహ్నంగా భావిస్తారు. దీపావళి రోజున ఏదైనా కొత్త వస్తువు కొనుగోలు చేయడం శుభప్రదమని ప్రజల నమ్మకం. ముఖ్యంగా బంగారం, వెండి, వాహనాలు, పాత్రలు, బట్టలు కొనడం ద్వారా లక్ష్మీదేవి, కుబేరులు ప్రసన్నమవుతారని, ఇంట్లో సంతోషం ఉంటుందని జనం విశ్వసిస్తారు. బంగారం, వెండి, వాహనాలను కొనుగోలు చేయలేకపోతే ఈ కింది మూడు వస్తువులు కొనుగోలు చేసినా శుభాలు కలుగుతాయని నమ్మకం. అవేంటో ఇప్పుడు తెలుసుకుందాం..



**భీమసేని కర్పూరం**

భీమసేని కర్పూరం సాధారణ కర్పూరం కన్నా గాఢమైన వాసన కలిగి ఉంటుంది. దీపావళి రోజు దీన్ని వెలిగించడం ద్వారా ఇంట్లోని ప్రతికూల శక్తి తొలగిపోయి సానుకూల శక్తి పెరుగుతుందని నమ్మకం. ఈ కర్పూరాన్ని పూజలో ఉపయోగించడం వల్ల లక్ష్మీదేవి ప్రసన్నమవుతుందని, సంపద, శ్రేయస్సు ఇంట్లో నిలుస్తాయని భావిస్తారు.

**నల్ల పసుపు**

దీపావళి రోజున నల్ల పసుపునకు కూడా ఎంతో ప్రాముఖ్యం ఉన్నది. పూజ సమయంలో లక్ష్మీదేవి ముందు నల్ల పసుపు ఉంచి, పూజ అనంతరం దానిని సురక్షితమైన స్థలంలో లేదా డబ్బు వద్ద ఉంచితే ఇంట్లో ఆర్థిక సంతోషం ఉంటుంది.

**ఉప్పు**

దీపావళి రోజున ఎనిమిది కిలోల ఉప్పు కొనడం కూడా శుభప్రదంగా భావిస్తారు. ఉప్పు ప్రతికూల శక్తిని గ్రహించే శక్తి కలిగి ఉండటంతో దీపావళి రోజున కొన్న ఉప్పును ఇంటి ముఖ్య ద్వారం వద్ద ఉంచడం ద్వారా ఇంట్లో సానుకూల వాతావరణం కొనసాగుతుందని విశ్వసిస్తారు. ఈ దీపావళి పండుగకు ఈ మూడు వస్తువులను కొనుగోలు చేసి, వాటిని సరిగ్గా వినియోగించడం ద్వారా లక్ష్మీదేవి అనుగ్రహం, సంపద, శ్రేయస్సు సంపాదించవచ్చునట.

# జుట్టు రాలుతుందా, ఆందోళనగా ఉందా...!

మన శరీరానికి కావల్సిన పోషకాల్లో జింక్ కూడా ఒకటి. జింక్ వల్ల మన శరీర రోగ నిరోధకశక్తి పెరుగుతుంది. కణాలు నిర్మాణమవుతాయి. ప్రోటీన్లు, డీఎన్ఏ నిర్మాణం వంటి వాటికి దాదాపుగా 300 వరకు ఎంజైమ్‌లు అవసరం అవుతాయి. ఈ ఎంజైమ్‌లను పనిచేసేలా చేయడం కోసం మనం రోజూ జింక్ ఉండే ఆహారాలను తీసుకోవాల్సి ఉంటుంది. మనం తినే ఆహారంలో జింక్ ఉండేలా చూసుకోవాలి. మన శరీరం జింక్‌ను నిల్వ చేసుకోదు. కనుక రోజూ జింక్ ఉండే ఆహారాలను తినాల్సి ఉంటుంది. ప్రతి రోజు మనకు పరిమిత మోతాదులో జింక్ అవసరం అవుతుంది.

**ఎవరికి ఎంత కావాలి..?**

పురుషులకు రోజుకు 11 మిల్లీగ్రాముల జింక్ అవసరం. అదే మహిళలకు అయతే 8 మిల్లీగ్రాములు సరిపోతుంది. గర్భిణీలు, పాలిచ్చే తల్లులకు రోజుకు 12 మిల్లీగ్రాముల జింక్ కావల్సి ఉంటుంది.

జింక్ లోపిస్తే శరీరం పలు సంకేతాలను, లక్షణాలను తెలియజేస్తుంది. దీంతో జింక్ లోపం వచ్చిందని నిర్ధారించుకోవచ్చు. ఇక ఆ సంకేతాలు ఏమిటంటే..చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచేందుకు, గాయాలైనప్పుడు రక్తం త్వరగా గడ్డ కట్టేలా చేసేందుకు జింక్ ఉపయోగపడుతుంది. జింక్ లోపం ఏర్పడితే గాయాలు తగిలినప్పుడు అవి త్వరగా నయం కావు. అలాగే ముఖంపై మొటిమలు కూడా వస్తుంటాయి. జింక్ లోపం వల్ల జీర్ణశక్తి తగ్గుతుంది. దీంతో ఆకలి ఉండదు. ఆహారం తినాలనిపించదు. దీని వల్ల సడెన్‌గా బరువు తగ్గిపోతారు. జింక్ లోపం వల్ల జుట్టు రాలిపోతుంది. జుట్టు చిట్లడం, జుట్టు పలుచబడడం, కాంతిని కోల్పోవడం వంటి లక్షణాలు అన్నీ జింక్ లోపాన్ని సూచిస్తాయి.

**రోగ నిరోధక శక్తి తగ్గుతుంది..**

జింక్ తగ్గితే రోగ నిరోధక శక్తి తగ్గుతుంది. దీంతో తరచూ జలుబు, దగ్గు, ఇన్‌ఫెక్షన్ల బారిన పడే అవకాశాలు ఎక్కువగా ఉంటాయి. తరచూ మీకు జలుబు, దగ్గు వస్తున్నా, ఇన్‌ఫెక్షన్లు అవుతున్నా, మీలో జింక్ లోపం ఉందని అర్థం చేసుకోవాలి. జింక్ తగినంత అందితే జలుబు దానంతట అదే తగ్గిపోతుంది. ఇక కంటి చూపుకు కూడా జింక్ అవసరం. శరీరానికి తగినంత జింక్ లభించకపోతే చూపు మందగిస్తుంది. మసకగా అనిపిస్తుంది. జింక్, విటమిన్ ఎ కంటి చూపును మెరుగు పరిచేందుకు ఎంతో ఉపయోగపడతాయి. కాబట్టి శరీరంలో జింక్ లోపిస్తే చూపు మసకబారుతుంది. జింక్ లోపం వల్ల గందరగోళంగా ఉంటుంది. మనస్సంతా ప్రశాంతంగా ఉండదు. ఆందోళనగా ఉంటారు. అలాగే సంతానోత్పత్తిపై కూడా ప్రభావం చూపుతుంది. కనుక ఈ లక్షణాలు ఉంటే జింక్ లోపం ఉందని అర్థం చేసుకోవాలి. జింక్ మనకు ఎక్కువగా శనగలు, తృణ ధాన్యాలు, సీ ఫుడ్, పుచ్చకాయ విత్తనాలు, గుమ్మడికాయ విత్తనాలు, వాల్ నట్స్, ఓట్స్, జీడిపప్పు, పెరుగు, డార్క్ చాక్లెట్లు తదితర ఆహారాల్లో ఉంటుంది. డాక్టర్ సలహా మేరకు జింక్ సప్లిమెంట్లను కూడా వాడుకోవచ్చు. దీంతో జింక్ లోపం నుంచి బయట పడతారు.



# చర్మ సమస్యలు పోవాలంటే .

వర్షాకాలంలో సహజంగానే అనారోగ్య సమస్యలు ఎక్కువ. వివిధ రకాల ఇన్‌ఫెక్షన్లు, సీజనల్ వ్యాధులు చుట్టుముడుతుంటాయి. మరోవైపు చర్మ సంబంధిత సమస్యలు కూడా ఎక్కువగా ఉంటాయి. వర్షపు నీరు, ఉక్కపోత, చెమట కారణంగా చర్మంపై దద్దుర్లు, దురద ప్రధానంగా కన్పిస్తుంటుంది. అయితే కొన్ని వంటింటి చిట్కాలతో సులభంగానే ఈ సమస్యల్నించి గట్టెక్కవచ్చంటున్నారు చర్మ వైద్య నిపుణుల్కు. స్నానానికి ముందు ఒక స్పూన్ బేకింగ్ సోడాలో నిమ్మరసం పిండుకుని మిశ్రమంగా తయారు చేసుకోవాలి. ఈ మిశ్రమాన్ని స్నానానికి ముందు మొత్తం శరీరానికి మర్దనా చేసి 15-20 నిమిషాలుంచాలి. ఆ తరువాత స్నానం చేయాలి. ఇలా చేయడం వల్ల దురద సమస్యల నుంచి విముక్తి పొందవచ్చు.ఒక గిన్నెలో వేడి నీళ్ల తీసుకొని అందులో వేపాకులు వేయాలి. ఆ నీళ్లను స్నానం చేసే నీళ్లల్లో కలుపుకుని స్నానం చేయాలి. ఇలా వారానికి 3 సార్లు చేస్తే దురద సమస్యల్నించి గట్టెక్కవచ్చు.

# ఆర్‌సీబీ సారథిగా కోహ్లీ? తుది నిర్ణయం విరాట్‌దే



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్)లో ఇంతవరకూ ట్రోఫీ గెలవకపోయినా అత్యంత ప్రజాదరణ కలిగిన జట్లలో ఒకటైన రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (ఆర్‌సీబీ)ను ఆ జట్టు మాజీ సారథి విరాట్ కోహ్లీ మళ్లీ నడిపించనున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. 2013 నుంచి తొమ్మిదేండ్ల పాటు జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించి 2021లో తప్పుకున్న కోహ్లీ.. మళ్లీ వచ్చే సీజన్‌లో సారథ్య పగ్గాలు చేపట్టనున్నట్టు జాతీయ మీడియాలో కథనాలు వస్తున్నాయి. ఐపీఎల్ రిటెన్షన్స్‌కు గురువారం (అక్టోబర్ 31) సాయంత్రంతో తెరపడనున్న నేపథ్యంలో ఆర్‌సీబీని గత మూడు సీజన్ల పాటు నడిపించిన దక్షిణాఫ్రికా దిగ్గజం ఫాఫ్ డుప్లెసిస్‌ను అతడి వయసు (40 ఏండ్లు) రీత్యా రిటైన్ చేసుకోవడం కష్టమేనని తెలుస్తోంది. మ్యాక్స్‌వెల్ వంటి హిట్టర్‌పైనా బెంగళూరు ఆసక్తి కనబరచడం లేదు. దీంతో మళ్లీ కోహ్లీకే కెప్టెన్సీ బాధ్యతలు అప్పజెప్పనున్నట్టు బెంగళూరు వర్గాల సమాచారం. ఒకవేళ కేఎల్ రాహుల్ (లక్నో సూపర్ జెయింట్స్), రిషభ్ పంత్ (ఢిల్లీ క్యాపిటల్స్), శ్రేయాస్ అయ్యర్(కోల్‌కతా) వేలంలోకి వస్తే వారిలో ఎవరినో ఒకరిని దక్కించుకుని కెప్టెన్సీ అప్పగించొచ్చన్న పుకార్లు షికార్లు చేస్తుండగా అనూహ్యంగా కోహ్లీ పేరు తెరపైకి రావడం గమనార్హం. మరి ఆర్‌సీబీ మేనేజ్‌మెంట్ ప్రతిపాదనకు కోహ్లీ అంగీకరిస్తాడా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. పదేండ్ల విరామం తర్వాత తమ జట్టుకు ఐపీఎల్ ట్రోఫీని అందించడంలో కీలకపాత్ర పోషించిన కెప్టెన్ శ్రేయస్ అయ్యర్‌ను కోల్‌కతా నైట్‌రైడర్స్ (కేకేఆర్) వదులుకోనున్నట్టు సమాచారం. 2022 వేలానికి ముందు అయ్యర్‌ను కేకేఆర్ రూ. 12.25 కోట్లతో దక్కించుకుని కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించింది. గతేడాది కోల్‌కతా టైటిల్ నెగ్గడంతో ఈసారి రిటెన్షన్ టాప్-1 పేరు (రూ. 18 కోట్లు) తనదే ఉండాలని అయ్యర్ పట్టుబట్టగా మేనేజ్‌మెంట్ అందుకు 'నో' చెప్పినట్టు తెలుస్తోంది. అయ్యర్‌తో పాటు గతేడాది మినీ వేలంలో రికార్డు ధర దక్కించుకున్న మిచెల్ స్టార్క్, స్టార్ ఆల్‌రౌండర్ ఆండ్రీ రస్సెల్‌నూ ఆ ఫ్రాంచైజీ వేలానికి వదిలేయనున్నట్టు వార్తలు వస్తున్నాయి. అయితే అయ్యర్‌ను రిటైన్ చేసుకోకపోయినా రైట్ టు మ్యాచ్ (ఆర్టీఎం) ఆప్షన్ ద్వారా దక్కించుకోవాలనే భావనలో మేనేజ్‌మెంట్ ఉన్నట్టు కేకేఆర్ వర్గాలు చెబుతున్నాయి. రింకూ సింగ్, సునీల్ నరైన్, వరుణ్ చక్రవర్తి, రమణ్‌దీప్ సింగ్‌ను కేకేఆర్ రిటైన్ చేసుకోనున్నట్టు వినికిడి. గుజరాత్ టైటాన్స్ సారథి శుభ్‌మన్ గిల్ ఫ్రాంచైజీ కోసం తన వేతనాన్ని తగ్గించుకునేందుకు సిద్ధమయ్యాడు. టాప్-1 రిటెన్షన్‌గా కాకుండా టాప్-2 (రూ. 14 కోట్లు) ప్లేయర్‌గా ఉండేందుకు అతడు ఆమోదం తెలిపాడు. రషీద్ ఖాన్ మొదటి రిటెన్షన్‌గా ఉండనున్నాడు.




## జస్ప్రీత్ బుమ్రాను వెనక్కి నెట్టిన దక్షిణాఫ్రికా బౌలర్.. ఐసీసీ టెస్ట్ నెంబర్ వన్ బౌలర్‌గా రబాడ

ఐసీసీ టెస్ట్ బౌలర్ల ర్యాంకింగ్స్‌లో నెంబర్ వన్ బౌలర్‌గా దక్షిణాఫ్రికా ఆటగాడు కసిగో రబాడ నిలిచాడు. ఇప్పటి వరకు అగ్రస్థానంలో కొనసాగిన భారత మిస్టరీ బౌలర్ జస్ప్రీత్ బుమ్రాను వెనక్కి నెట్టాడు. బుమ్రా ఏకంగా రెండు ర్యాంకులు దిగజారి మూడోస్థానానికి చేరాడు. మిర్పూర్‌లో జరిగిన తొలి టెస్ట్‌లో బంగ్లాదేశ్‌పై రబాడ తొమ్మిది వికెట్లు కూల్చాడు. దీంతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో మూడు ర్యాంకులు ఎగబాకి అగ్రస్థానానికి చేరుకున్నాడు. ఆ మ్యాచ్‌లో రబాడ 300 టెస్ట్ వికెట్ల మైలురాయిని సైతం అందుకున్నాడు. రబాడ మళ్లీ చాలా సంవత్సరాల తర్వాత మళ్లీ నెంబర్ వన్ స్థానానికి చేరుకున్నాడు. కెరీర్‌లో తొలిసారిగా 2018 జనవరిలో టాప్ టెస్ట్ బౌలర్‌గా నిలిచాడు. 2019 ఫిబ్రవరిలో నెంబర్ వన్ స్థానం నుంచి దిగజారాడు. ఇదిలా ఉండగా.. టీమిండియా బౌలర్ బుమ్రా 846 పాయింట్లతో మూడోస్థానాకి చేరాడు. ఆస్ట్రేలియా ఫాస్ట్ బౌలర్ జోష్ హేజిల్‌వుడ్ నెంబర్-2 స్థానంలో ఉన్నాడు. టాప్-4లో భారత వెటరన్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్, ఆస్ట్రేలియా కెప్టెన్, ఫాస్ట్ బౌలర్ పాట్ కమిన్స్ ఐదో స్థానంలో ఉన్నారు. స్పిన్నర్ రవీంద్ర జడేజా రెండుస్థానాలు దిగజారి.. ఎనిమిదో స్థానానికి చేరుకున్నాడు. పాకిస్థాన్ స్పిన్నర్ నోమన్ అలీ 9వ స్థానంలో నిలిచాడు. ఇంగ్లండ్‌తో స్వదేశంలో జరిగిన సిరీస్‌లో రెండు, మూడు టెస్టుల్లో అద్భుతంగా బౌలింగ్ చేసిన జట్టును 2-1 తేడాతో నోమన్ గెలిపించాడు. దీంతో ఐసీసీ టెస్ట్ ర్యాంకింగ్స్‌లో ఎనిమిది స్థానాలు మెరుగుపరుచుకొని తొలిసారిగా టాప్-10లో చోటు దక్కించుకున్నాడు. పుణె టెస్టులో భారత్‌పై సిరీస్‌ను గెలుపొందడంలో కీలకపాత్ర పోషించిన న్యూజిలాండ్ లెఫ్టార్మ్ స్పిన్నర్ మిచెల్ సాంట్నర్ వ్యక్తిగత ర్యాంక్‌ను మెరుపరుచుకున్నాడు. 13 వికెట్లు తీసిన సాంట్నర్ 30 స్థానాలు ఎగబాకి.. ప్రస్తుతం 44వ ప్లేస్‌లో ఉన్నాడు. ఇక టీమిండియా యువ బ్యాటర్ యశస్వీ జైస్వాల్ బ్యాటింగ్‌లో మూడో స్థానానికి చేరాడు. టీమిండియా ఆటగాళ్లలో జైస్వాల్ ఒక్కడే టాప్-10లో కొనసాగుతున్నాడు. ఇక నెంబర్ వన్ బ్యాటర్‌గా ఇంగ్లండ్ ఆటగాడు జోరూట్ కొనసాగుతున్నాడు.

## అభిమన్యు, నితీశ్‌పై ఫోకస్
## నేటి నుంచి భారత్ 'ఎ', ఆసీస్ 'ఎ' పోరు

ప్రతిష్ఠాత్మక బోర్డర్-గవాస్కర్ ట్రోఫీకి సన్నాహకంగా భారత్ 'ఎ', ఆస్ట్రేలియా'ఎ' జట్ల మధ్య నాలుగు రోజుల మ్యాచ్‌కు గురువారం తెరలేవనుంది. భారత సీనియర్ తుది జట్టులో చోటు ఆశిస్తున్న యువ ఓపెనర్ అభిమన్యు ఈశ్వరన్, నితీశ్‌కుమార్‌రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణపై ప్రధానంగా దృష్టి నెలకొన్నది. ఇప్పటికే జట్టుకు ఎంపికైన ఈ ముగ్గురు.. యువ ఆసీస్‌పై సత్తాచాటాలని చూస్తున్నారు. అయితే ఆసీస్ పరిస్థితులకు వీళ్లు ఎలా రాణిస్తారనేది ఆసక్తికరంగా మారింది. వ్యక్తిగత కారణాలతో కెప్టెన్ రోహిత్ దూరమైతే..అభిమన్యు తుది జట్టులోకి వచ్చే అవకాశముంది. మరోవైపు పేస్ ఆల్‌రౌండర్‌గా నితీశ్‌ను ప్రయోగించేందుకు టీమ్ మేనేజ్‌మెంట్ ఆలోచిస్తున్నది.

## ఇండియా చేతిలో ఓడాకే .. రిటైర్మెంట్ ఆలోచన పుట్టింది : మాథ్యూ వేడ్



ఆస్ట్రేలియా మాజీ వికెట్ కీపర్ మాథ్యూ వేడ్ అంతర్జాతీయ క్రికెట్‌కు మంగళవారం గుడ్‌బై చెప్పిన విషయం తెలిసిందే. అయితే ఈ ఏడాది జరిగిన టీ20 వరల్డ్‌కప్‌లో ఇండియా చేతిలో ఆస్ట్రేలియా ఓడింది. ఆ మ్యాచ్‌లో ఓడిన తర్వాత తనకు క్రికెట్‌కు వీడ్కోలు పలకాలన్న ఆలోచన పుట్టినట్లు వేడ్ గుర్తు చేశాడు. తన కెరీర్ ముగిసిందో ఏమో అన్న ఆలోచన తన మెదడును తాకినట్లు చెప్పాడు. సెయింట్ లూసియాలో జరిగిన సూపర్ 8 మ్యాచ్‌లో ఆస్ట్రేలియా 24 రన్స్ తేడాతో ఓడిపోయింది. ఆ మ్యాచ్‌లో కెప్టెన్ రోహిత్ శర్మ 41 బంతుల్లో 92 రన్స్ చేసిన జట్టు విజయంలో కీలక పాత్ర పోషించాడు. అయితే ఆ సమయంలోనే తన రిటైర్మెంట్ ఆలోచన కలిగినట్లు వేడ్ చెప్పాడు. ఇండియా చేతిలో ఓటమి తర్వాత తన కెరీర్ ముగిసిందో ఏమో అన్న భావన స్ఫురించిందన్నాడు. అదో భావోద్వేగపూరిత క్షణమన్నారు. టీ20 క్రికెట్‌లో మిడిల్ లోయర్ ఆర్డర్‌లో మాథ్యూ వేడ్ సాధారణంగా బ్యాటింగ్ చేస్తుంటాడు. అయితే కొత్తగా జోష్ ఇంగ్లిస్ వికెట్ కీపర్ బాధ్యతలు చేపడుతున్నాడు. అతను టాప్ ఆర్డర్‌లోనూ బ్యాటింగ్ చేయగలదు. ఆ అంశం వల్ల కూడా తనలో రిటైర్మెంట్ ఆలోచన కలిగినట్లు చెప్పాడు. టాప్ నుంచి మిడిల్ ఆర్డర్ మధ్యలో ఆడే బ్యాటర్ కోసం జట్టు చూస్తున్నదని, అందుకే జోష్ ఇంగ్లిస్ ఆ రోల్‌కు సెట్ అవుతాడని వేడ్ చెప్పాడు. ఐపీఎల్ వేలంలో పాల్గొనడం లేదని వేడ్ తెలిపాడు. సీజన్ సుదీర్ఘంగా సాగుతుందని, దాని వల్ల జట్టుకు అందుబాటులో ఉండే అవకాశాలు లేవన్నారు. బీబీఎల్, ఐఎల్టీ20 టోర్నీల్లో ఆడనున్నట్లు చెప్పాడు.

## నెట్స్‌లో చెమటోడ్చిన టీమ్‌ఇండియా
## రేపటి నుంచి కివీస్‌తో మూడో టెస్టు

టీమ్‌ఇండియా కీలక పోరుకు సిద్ధమైంది. సొంతగడ్డపై అనూహ్యంగా న్యూజిలాండ్‌కు సిరీస్‌కు సమర్పించుకున్న రోహిత్‌సేన..ఆఖరి మ్యాచ్‌లోనైనా గెలిచి పరువు దక్కించుకోవాలని చూస్తున్నది. ఇందుకోసం గురువారం జరిగిన ప్రాక్టీస్ సెషన్‌లో తీవ్రంగా చెమటోడ్చారు. అంచనాలు, వ్యూహాలు బెడిసికొట్టిన వేళ తొలి రెండు టెస్టుల్లో ఓటమివైపు నిలిచిన టీమ్‌ఇండియా..వాంఖడేలో కివీస్‌కు చెక్ పెట్టాలని చూస్తున్నది. గత రెండు మ్యాచ్‌ల్లో స్పిన్‌తో ఇబ్బందులు ఎదుర్కొన్న బ్యాటర్లపై కోచింగ్ బృందం ప్రధానంగా దృష్టి సారించింది. అస్టిస్టెంట్ కోచ్ అభిషేక్ నాయర్..నెట్స్‌లో బ్యాటర్ల ఆటతీరును నిశితంగా పరిశీలించాడు.మూడో టెస్టుకు ఆతిథ్యమిస్తున్న వాంఖడే పిచ్ స్పిన్‌కు అనుకూలించనున్న నేపథ్యంలో కివీస్ కూడా తమ వ్యూహాలకు పదును పెట్టింది. సాంట్నర్..మరోమారు విజృంభిస్తే కివీస్ క్లీన్‌స్వీప్ లక్ష్యం నెరవేరినట్లే.




## నెక్స్ట్ అంతా మనదే.! నాతో నాకే పోటీ అంటున్న మీనాక్షి చౌదరి.

నెక్స్ట్ అంతా మనదే అంటుంది ఓ హీరోయిన్. నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పుడు మాత్రం ఇండస్ట్రీ అంతా నాదే అంటున్నారామె. రాబోయే సినిమాలన్నీ ఈ భామవే. పైగా స్టార్ హీరోలకు సైతం ఫేవరేట్ అయిపోతున్నారు ఆ భామ. మరి హీరోలందర్నీ టార్గెట్ చేస్తూ సైలెంట్ కిల్లర్ ఆఫ్ సౌత్ సినిమాగా మారిపోతున్న ఆ బ్యూటీ ఎవరో చూద్దామా..? నెక్స్ట్ అంతా మనదే అంటుంది ఓ హీరోయిన్. నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పుడు మాత్రం ఇండస్ట్రీ అంతా నాదే అంటున్నారామె. రాబోయే సినిమాలన్నీ ఈ భామవే. నెక్స్ట్ అంతా మనదే అంటుంది ఓ హీరోయిన్. నిన్న మొన్నటి వరకు కాస్త సైలెంట్‌గా ఉన్నట్లు కనిపించినా.. ఇప్పుడు మాత్రం ఇండస్ట్రీ అంతా నాదే అంటున్నారామె. రాబోయే సినిమాలన్నీ ఈ భామవే. పైగా స్టార్ హీరోలకు సైతం ఫేవరేట్ అయిపోతున్నారు ఆ భామ. మరి హీరోలందర్నీ టార్గెట్ చేస్తూ సైలెంట్ కిల్లర్ ఆఫ్ సౌత్ సినిమాగా మారిపోతున్న ఆ బ్యూటీ ఎవరో చూద్దామా..? కొందరు హీరోయిన్లకు అదృష్టం కాస్త ఆలస్యంగా తలుపు తడుతుంది. మీనాక్షి చౌదరి విషయంలోనూ ఇదే జరుగుతుందిప్పుడు.

## ఈమె అందానికి వెన్నెల కూడా ఫిదా.. గోర్జియస్ ప్రగ్య జైస్వాల్..



## నందమూరి వారసుడి మాస్ ఎంట్రీ..



ఎన్టీఆర్ ఎమోషనల్ విషెస్ మీ ముత్తాత ఎన్టీఆర్ గారు, మీ తాత హరికృష్ణ గారు, మీ తండ్రి జానకీరామ్ అన్నా ఆశీర్వాదాలు నీకు ఉంటాయి. అంటూ తారక రామారావుకు ఆశీర్వాదాలను అందించారు. నందమూరి ఫ్యామిలీ నుంచి మరో యువ నటుడు ఎంట్రీ ఇవ్వబోతున్న విషయం తెలిసిందే. సినీ పరిశ్రమలోకి అడుగుపెట్టిన తొలి సందర్భంలోనే జూనియర్ ఎన్టీఆర్ అతనికి అభినందనలు తెలిపారు. దివంగత జానకీరామ్ తనయుడైన తారక రామారావు హీరోగా వైవీఎస్ చౌదరి దర్శకత్వంలో ఎంట్రీ ఇవ్వనున్నాడు. ఈ సందర్భంగా తన సోషల్ మీడియాలో జూనియర్ ఎన్టీఆర్ ఎమోషనల్ ట్వీట్ చేశారు. జూనియర్ ఎన్టీఆర్ తన ట్వీట్‌లో, "తొలి మెట్టు ఎక్కుతున్నావు రామ్. సినిమా ప్రపంచం నీకు లెక్కలేనన్ని మధుర క్షణాల్ని అందిస్తుంది. విజయం నీతో ఉండాలి. మీ ముత్తాత ఎన్టీఆర్ గారు, మీ తాత హరికృష్ణ గారు, మీ తండ్రి జానకీరామ్ అన్నా ఆశీర్వాదాలు నీకు ఉంటాయి.



## గ్లామర్ షోలో డోస్ పెంచేస్తున్న తమన్నా.! మిల్కీ బ్యూటీ అందాలకు అడ్డేముంది.!

ఎక్కడికొచ్చినా.. ఏం చేసినా కెమెరా కళ్లు తనపై తప్ప పక్క వాళ్ల మీదకు వెళ్లకూడదని మెంటల్‌గా ఫిక్సైపోయారు మిల్కీ బ్యూటీ. అందుకే ఈ మధ్య అందాల ఆరబోతలో పిహెచ్‌డీ పూర్తి చేసారు. 18 ఏళ్ళ కెరీర్‌లో ఫాలో అయిన రూల్స్ తీసి పక్కనబెట్టేస్తున్నారు తమన్నా.. కాంపిటీషన్ తట్టుకోవాలంటే గ్లామర్‌లో డోస్ పెంచాల్సిందే అని ఫిక్సైపోయారు. తాజాగా మళ్లీ రెచ్చిపోయారు. చూస్తున్నారుగా.. పబ్లిక్ ఈవెంట్‌లో తమన్నా ఏ రేంజ్ గ్లామర్ షో చేస్తున్నారో..? మధ్య అందాల ఆరబోతలో పిహెచ్‌డీ పూర్తి చేసారు. అందాల ఆరబోతకు మిల్కీ బ్యూటీ ఎప్పుడూ విరుద్ధం కాదు.. కానీ అందులో హద్దులైతే పెట్టుకున్నారు తమన్నా. ముఖ్యంగా ఇంటిమేట్ సీన్స్.. లిప్ లాక్స్ విషయంలో రూల్స్ బ్రేక్ చేయలేదు. కానీ ఇప్పుడన్నీ ఓకే అంటున్నారు.

Edited Printed Published and Owned by SOYINENI MAHESH, **RNI Reg no. APTEL/2001/5268** printed at m/s Ganesh Printers Ramantapur Hyderabad, Published at m/s Bavani Publication Trust Plot No C-1/2c idl Uppal hydrabad-500039 Chieff Editor : S.Mahesh, 94946 59622, office : 8309979541, Admn office: 1-7-334 2nd floor Musherabad Hydrabad -500020